నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 18-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 267 పేజీలు:6 వెల: రూ.1/-

'రాష్ట్ర స్థాయి సినారె వాగ్భూషణ పురస్కారాని'కి అయినంపూడి శ్రీలక్ష్మి ఎంపిక...

హైదరాబాద్, జులై 17:తెలంగాణ కళా వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందజేస్తున్న 'రాష్ట్ర స్థాయి వాగ్భూషణ పురస్కారం 2023'కు గాను ప్రముఖ కవయిత్రి ,వ్యాఖ్యాత, అనువాదకురాలు అయినంపూడి శ్రీలక్ష్మిని ఎంపిక చేసినట్లు పురస్కార కమిటీ చైర్మన్ దాస్యం సేనాధిపతి, సంస్థ అధ్యక్షులు అనుముల దయాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 21న హైదరాబాద్‌లో జరిగే ఓ ప్రత్యేక కార్యక్రమం లో మాజీ కేంద్ర మంత్రి,మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సి. హెచ్.విద్యాసాగర్ రావు చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు..దాస్యం సేనాధిపతి పురస్కార కమిటీ చైర్మన్అనుముల దయాకర్అధ్యక్షులు తెలంగాణ కళావేదిక

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో చెలరేగిన మంటలు

భోపాల్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. మధ్యప్రదేశ్ కుర్వాయి కేథోరా రైల్వే స్టేషన్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. భోపాల్-ఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక కోచ్‌లోని బ్యాటరీ బాక్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులంతా ఆందోళనకు గురయ్యారు. హుటాహుటిన ట్రైన్ నుంచి దిగిపోయారు. వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.సోమవారం ఉదయం వందే భారత్ రైలు భోపాల్ నుంచి ఢిల్లీ బయలు దేరింది. రైలు కుర్వాయి స్టేషన్ వద్దకు రాగానే బ్యాటరీ నుంచి మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే సమాచారాన్ని లోకో పైలట్‌కు అందించారు. దీంతో రైలును అక్కడే నిలిపివేశారు. ఈ క్రమంలో అగ్నిమాపక దళం అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనలో ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని.. ఎలాంటి గాయాలు కాలేదని ఇండియన్ రైల్వే ప్రకటించింది.

రాజ్యసభకు విదేశాంగ మంత్రి జైశంకర్ సహా 11 మంది ఏకగ్రీవం..!

న్యూఢిల్లీ, జులై 17:। పలు రాష్ట్రాల్లో రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 24న ఎన్నికలు జరుగాల్సి ఉంది. బెంగాల్‌లో ఆరు, గుజరాత్‌లో మూడు, గోవాలోని ఒక స్థానానికి నోటిఫికేషన్ వెలువడిన విషయం విధితమే. అయితే, ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవంకానున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఓబ్రెయిన్ రాజ్యసభకు ఎన్నికవనున్నారు.

ఆయా అభ్యర్థులకు పోటీగా ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. నేటి ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. గుజరాత్ నుంచి జైశంకర్‌తో పాటు బాబు దేశాయ్, దేవ్‌సింగ్ జాలా పోటీలో ఉన్నారు. బెంగాల్ నుంచి డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్, సుఖేందు శేఖర్ రే, సమీరుల్ ఇస్లాం, ప్రకాశ్ చిక్ బరాక్, సాకేత్ గోఖలే బరిలో ఉండగా.. గోవా నుంచి సదానంద్ షెట్ తనవాడే బరిలో నిలువగా.. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానున్నది.

ఇదిలా ఉండగా.. జులై 24 తర్వాత 245 మంది సభ్యులున్న రాజ్యసభలో మరో ఏడు సీట్లు ఖాళీ కానున్నాయి. ఇందులో జమ్మూకశ్మీర్ నుంచి నాలుగు, ఉత్తరప్రదేశ్‌లో రెండు నామినేటెడ్‌తో పాటు మరో సీటు ఖాళీ కానుండగా.. దాంతో రాజ్యసభలో సభ్యుల బలం 238కి తగ్గనున్నది. అయితే, రాజ్యసభలో మెజారిటీ మార్క్ 120 కానుండగా.. బీజేపీ, మిత్రపక్షాలు కలుపుకొని ప్రభుత్వానికి 105 సభ్యుల మద్దతు ఉంటుంది. ఐదుగురు నామినేటెడ్, ఇద్దరు స్వతంత్ర ఎంపీల మద్దతు బీజేపీ ఉండడంతో బలం 112కి చేరనున్నది. మెజారిటీ కంటే ఎనిమిది సీట్లు తక్కువ కానున్నాయి.

కాలేజీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి.. ప్రభుత్వంతో హెచ్‌సీసీబీ ఒప్పందం

హైదరాబాద్, జులై 17: దేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందుస్తాన్ కోకా-కోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) 2023 -24 నాటికి అదనంగా మరో 10వేల మంది కళాశాల విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. హెచ్‌సిసిబి, తెలంగాణ ప్రభుత్వం కలిసి 2022లో తమ భాగస్వామ్య మొదటి సంవత్సరంలో ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం 10,196 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చాయి.

తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, కర్మాగారాలు, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి సి హెచ్ మల్లారెడ్డి సమక్షంలో హెచ్‌సిసిబి , తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్నివిస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ప్రిన్సిపల్ సెక్రటరీ, జయేష్ రంజన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (యాఐ) సీఈఓ శ్రీకాంత్ సిన్హా, హిందూస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ చీఫ్ పబ్లిక్ అఫైర్స్, కమ్యూనికేషన్స్ డ సస్టైనబిలిటీ ఆఫీసర్ హిమాన్షు ప్రియదర్శి , కంపెనీ హెడ్, హెచ్ ఆర్ చిత్ర గుప్తా, ఇతర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేటి కందం- నేటికీ అందం

కం॥ మండు గాంధి పథమున
దండిగ-ప్రజలను నడిపి స్వదం త్రమ్మునకై
మెండుగ-మెండుగ-నెల్లను
మండేలా చేసిన కృషి మనసియంబౌ!!

-రాధశ్రీ

(జులై 18 నెల్సన్ మండేలా జన్మదినాన్ని "ప్రపంచ మండేలా దినంగా పాటించాలని ఐ.రా.స. తార్యానించింది...)

సెల్:9494481210

రాహుల్ గాంధీ లీడర్ కాదు.. ఒన్లీ రీడర్ - రైతు సదస్సులో మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 17: (నేటినిజం ప్రతినిధి): పేరుకే జాతీయ పార్టీ అని, ఊరుకో విధానం అమలు చేయడమే ఆ పార్టీ విధానమని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు.. ఆ పార్టీకి చెందిన రాహుల్ గాంధీ లీడర్ కాదని, అయన కేవలం రీడర్ మాత్రమే నని వ్యాఖ్యానించారు.. రైతుల గురించి,ఉచిత విద్యుత్ గురించి ఏమి తెలియని రేవంత్ రెడ్డి వాళ్లు రాసిన ఇచ్చిన స్క్రిప్ట్ చదివి వెళ్లి పోతారంటూ మండిపడ్డారు.. మధిర నియోజకవర్గం చింతకాని రైతు వేదికలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్వర్యంలో జరిగిన రైతు సదస్సులో రవాణా శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "రైతులకు కేవలం 3గంటల విద్యుత్ ఇవ్వాలి అని చేసిన వ్యాఖ్యల పట్ల రైతులు ఆగ్రహంతో ఉన్నారు. కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు. వ్యవసాయంకు కావాల్సిన ప్రధానమైనది విద్యుత్. రైతులకు నేడు కేసీఆర్ 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్లే పంటలు విస్తారంగా పండుతున్నాయని అన్నారు.

ఒకప్పుడు పక్క రాష్ట్రాల నుండి ధాన్యం దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎన్నడు లేని విధంగా నేడు మనమే ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే స్థితికి చేరుకున్నా" మన్నారు.

"ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు అన్ని విద్యుత్ సంస్థలు కలిపి సరఫరా చేసింది కేవలం 7800 మెగా వాట్స్ మాత్రమేనని.., నాడు రైతులు తమ మోటార్లకు ఆటో స్టార్టర్లకు పెట్టుకునే దుస్థితి ఉండగా.. ఎప్పుడూ కరెంట్ వచ్చేదో.. పోయేదో తెలియదనీ.. ఒకేసారి అన్ని మోటార్లు స్టార్ట్ అయ్యే సరికి మోటార్లు కాలిపోయేవి అన్నారు.

కానీ కేసీఆర్ వచ్చాక ఆ దుస్థితి ఉండొద్దు అని రైతులకు 24గంటలు ఉచితంగా ఇచ్చామని" అన్నారు..

మన సీలేరు పవర్ ప్లాంట్ ను అప్పనంగా ఆంధ్రకు అప్పజెప్పారనీ ఆరోపించారు. 7800 మెగా వాట్స్ గా ఉన్న విద్యుత్ సామర్థ్యం నేడు దాన్ని 18వేల మెగా వాట్స్ కు తీసుకొచ్చారని, రెప్పపాటు కరెంట్ పోకుండా రైతులకు నిర్విరామంగా విద్యుత్ అందిస్తున్నామ న్నారు.

రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి, అనేక నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించేందుకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందనీ తెలిపారు. మీకు దమ్ముంటే రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే మా పార్టీ కండువా కప్పుకుంట అని అప్పటి ప్రతిపక్ష నేత జానారెడ్డి అసెంబ్లీ సభలో కేసీఆర్ కి సవాల్ విసిరారని గుర్తు చేశారు

శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుండి ఎల్ ఎం బి లోకి నీటిని విడుదల చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ లు సోమవారంమిడ్ మానేరు జలాశయంలోని జలాలను దిగువకు విడుదల చేశారు.ప్రస్తుతం శ్రీ రాజ రాజేశ్వర స్వామి జలాశయం (మిడ్ మానేరు జలాశయం) లో 15 టీఎంసీల నీరు ఉంది. లోయర్ మానేరు డ్యాంలో ప్రస్తుతం 7 టీఎంసీల నీరు ఉంది.

ఆగస్ట్ మాసం సగ భాగం ముగిసిన వర్షాలు పడక రైతులు పంటల సాగు కోసం దీనంగా మోగులు వైపు ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలోవర్షాభావ పరిస్థితులనూ అధికమిస్తూ పంట క్షేత్రాలకు సాగుకు జలాలు అందించేందుకు వీలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని మిడ్ మానేరు గేట్లను 4 గేట్లను ఎత్తి లోయర్ మానేరు డ్యాం లోకి 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. లోయర్ మానేరు జలాశయం నుండి త్వరలోనే ఎల్.ఎండి దిగువకు నీటిని విడుదల చేస్తారు. తద్వారా ప్రభుత్వం పది లక్షల ఎకరాల్లో సాగు కు ఆటంకం కలగకుండా చూస్తుంది.కార్యక్రమం లో శాసన సభ్యులు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్ లు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం.. అంత్యక్రియలకు వెళ్తూ తల్లీ కుమారుడు మృతి

మెదక్, జులై 15:(నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కౌడిపల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లిలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో తల్లీకుమారుడు మృతి చెందారు.

వివరాల్లోకి వెళ్తే.. చిల్పేచేడ్ మండల పరిధిలోని బట్టు తండాకు చెందిన రుదావత్ గోప్యా(40) తన తల్లి రాంకీ బాయ్‌తో కలిసి బైక్‌పై కొత్తపేట గ్రామానికి ఆదివారం రాత్రి బయల్దేరారు. అయితే తల్లీకుమారుడు ప్రయాణిస్తున్న బైక్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు క్షతగాత్రులిద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ప్రాణాలు కోల్పోయారు. కొత్తపేటలో వారి బంధువు చనిపోగా.. గోప్యా, రాంకీ బాయ్ కలిసి అంత్యక్రియలకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

అరకపట్టి పొలం దున్ని, నాట్లు వేసి, ఎరువు చల్లిన మంత్రి శ్రీనివాస గౌడ్

మహబూబ్‌నగర్, జులై 17:అమాత్యులు పోలంలోకి దిగారు.. అరక పట్టి పోలం దున్నారు.. ఫ్యాంట్ మడిచి నాట్లు పోశారు.. ఆపై ఎరువులు కూడా చల్లారు.. ఇంతకీ ఎవరా మంత్రి వివరాలలోకి వెళితే హన్వాడ నుంచి మహబూబ్ నగర్ వెళ్తున్న క్రమంలో హన్వాడ మండలం చిన్నదర్పల్లికి చెందిన బాలకిషన్ రావు అనే రైతు పొలంలో వరి నాట్లు వేస్తుండగా పొలంలో దిగిన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ గొర్రుతో కరిగెట చేశారు. అనంతరం ఎరువు చల్లారు. రైతులతో కలిసి నాట్లు వేశారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఉచితంగా నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తుంటే.. మరోవైపు కాంగ్రెస్ మాత్రం మూడు గంటల కరెంటు చాలని అన్నదాతను ఆగం చేసేందుకు కుట్ర చేస్తోందని అక్కడున్న రైతులతో మంత్రి పేర్కొన్నారు. ఇక స్వయంగా మంత్రి పొలంలో దిగి నాటు వేయడంతో రైతులు, రైతు కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది నిదర్శనమని వారు పేర్కొన్నారు

త్వరలోనే అందుబాటులోకి మల్టీ జనరేషన్ పార్కు : స్పీకర్ పోచారం

బాన్సువాడ, జూలై 17 : పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు మల్టీ జనరేషన్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో రూ. 4 కోట్లతో కల్కి చెరువులో సమీపంలో ఏర్పాటు చేస్తున్న పార్కును పనులను సోమవారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణం బ్యూటిఫికేషన్‌లో భాగంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో టీయూఎఫ్ఐడీసీ పథకం కింద మంజూరు చేసిన నిధులతో ఈ పనులు చేపట్టామని తెలిపారు.ఇందులో ఉమెన్ , సీనియర్ సిటిజన్, చిల్డ్రన్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

పార్కులో వాకింగ్ ట్రాక్, యోగా, ధ్యానం చేసుకోవడానికి, పిల్లలు ఆడుకోవడానికి సదుపాయాలు కల్పిస్తుండడంతో పాటు రెస్టారెంట్, పార్కింగ్, మరుగుదొడ్లను సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇలా అన్ని వసతులతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి పార్కు ఈ చుట్ట పక్కలే కాదని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేదని తెలిపారు.

పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.

రాష్ట్రంలో నాలుగు రోజులు అతి భారీ వర్షాలు.. ఆ జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్ జారీ..!

హైదరాబాద్, జులై 17: తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిజామాబాద్, జయశంకర్, ములుగు, భద్రాద్రి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, భువనగిరి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.

మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి, హైదరాబాద్, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం మహబూబాబాద్‌లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయ్యింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని, ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ.

పూంచ్‌లో చొరబాటుకు యత్నం.. ఇద్దరు ఉగ్రవాదులు హతం..!

న్యూఢిల్లీ, జులై 17:జమ్మూ కాశ్మీర్ పూంచ్ జిల్లాలో ఉగ్రవాదులు చొరబాటుకు యత్నించారు. వెంటనే స్పందించిన బలగాలు ఉగ్రవాదుల ప్రయత్నాలను విఫలం చేసింది. జమ్మూకశ్మీర్ పోలీసుల కలిసి ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారు. ఉగ్రవాదుల మృతిని ఆర్మీ ధ్రువీకరించింది. అంతకుముందు రోజు పూంచ్ సెక్టార్‌లో అనుమానాస్పద కదలికలను గమనించిన బలగాలు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంట సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది. పూంచ్ సెక్టార్‌లోని ఎల్ఓసీ వెంబడి భారత సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసుల సంయుక్త సెర్చ్ ఆపరేషన్ జరుగుతుందని పోలీసులు తెలిపారు.

నకిలీ విత్తనాల వ్యాపారంలో ఎమ్మెల్యే కోనప్ప - ప్రవీణ్ కుమార్ ఆరోపణ

ఆదిలాబాద్, జులై 17: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే నకిలీ విత్తనాల వ్యాపారం చేస్తూ పేద రైతులను నిలువునా ముంచుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ,ఆంధ్ర ప్రాంతం నుండి నకిలీ విత్తనాలు తెచ్చి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమ్ముతున్నారని, ఈ దందాకు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కారకులని అన్నారు. బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడలో ఆయన మీడియా తో మాట్లాడుతూ, . తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేకపోవడం వల్ల బ్యాంకులు వారి అకౌంట్లను హోల్డ్ లో పెడుతున్నారని,రై తు బంధు నిధులు వస్తే బ్యాంకులు ఆపుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. హైదరాబాద్ నగరంలోని వందల కోట్ల విలువైన భూములను ప్రభుత్వం రహస్య జీవోల ద్వారా బిఆర్ఎస్ నాయకులకు అక్రమంగా కట్టబెడుతుందని ఆయన ఆరోపించారు.అందుకోసమే ప్రభుత్వం 59 వ జీవో తీసుకొచ్చిందన్నారు.కానీ బహుజన రాజ్యంలో ఆ భూములన్నీ స్వాధీనం చేసుకుని పేద ప్రజలకు పంచుతామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీదం గణపతి,జిల్లా అధ్యక్షులు మహేందర్,ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి నాయకులు రత్న పురం రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి కాంత్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్, జిల్లా నియోజకవర్గ ఇంచార్జి జంగుబాపు , మహిళా నాయకురాలు అర్చన,ఆదిలాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి మెస్రం మీనా, ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి సోయం చెన్నయ్య,ఖానాపూర్ ఇంఛార్జి బన్సీలాల్ రాథోడ్,సీనియర్ నాయకులు మేకల మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూర్‌లో విపక్షాల భేటీ.. యూపీఏ పేరు మారే ఛాన్స్!

న్యూఢిల్లీ, జులై 17:కాంగ్రెస్, టీఎంసీ, ఆప్ సహా బీజేపీని వ్యతిరేకించే పార్టీలతో కూడిన నూతన కూటమి పేరు ఇక యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ)గా కొనసాగే అవకాశం లేదు.

బెంగళూర్‌లో మంగళవారం 20 పార్టీలకు పైగా పాల్గొనే విపక్షాల మెగా భేటీలో (రాజ్యాంగబద్ధతిని ఓవవబి) యూపీఏ పేరు మార్పు దిశగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ రెండు సార్లు అధికారంలో ఉంది.

విపక్ష సంకీర్ణం పేరు మార్పుపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ స్వయంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని దీనిపై విపక్ష భేటీలో సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. విపక్ష పార్టీలన్నీ యూపీఏ పేరు మార్పుపై విస్తృతంగా చర్చించి ఈ భేటీలోనే ఓ నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.

బీజేపీ వ్యతిరేక కూటమి కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని ఖరారు చేయడంతో పాటు రాష్ట్రాల వారీగా సీట్ల సర్దుబాటుపైనా ఈ సమావేశంలో చర్చలు జరుపుతారు.

కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు విపక్షాలను ఏకం చేసే దిశగా అవసరమైన వ్యూహాలను ఖరారు చేస్తారు. విపక్షాలు ఉమ్మడిగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ కోసం మరో సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. ఈవీఎంలు, ఎన్నికల సంస్కరణలపైనా ఈ సమావేశంలో విపక్షాలు చర్చించనున్నాయి. ఇక కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్వాగతోపన్యాసంతో మంగళవారం విపక్షాల సమావేశం ప్రారంభం కానుండగా తొలి రోజు భేటీ అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

వెనుకంజలో మన విశ్వవిద్యాలయాల నాణ్యతలు..!

("నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్" ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆధారంగా)

ప్రపంచవ్యాప్తంగా 31,097 యూనివర్సిటీలు ఉండగా మన దేశవ్యాప్తంగా 1,113 కేంద్రీయ, రాష్ట్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. భారతావనిలో దాదాపు 43,000 కళాశాలలు, 4.13 కోట్లకు పైగా విద్యార్థినీవిద్యార్థులు యూనివర్సిటీ విద్యను అభ్యసిస్తున్నట్లు వివరాలు తెలుపుతున్నాయి. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నేతృత్వంలోని "నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్, ఎన్ఐఆర్‌యఫ్-2023" చేసిన అధ్యయన ఫలితాలను ఇటీవల విడుదల చేసి దేశంలోని అనేక యూనివర్సిటీ, కళాశాలల ర్యాకింగ్స్‌ను శాస్త్రీయంగా నిర్ణయించి జాబితాను విడుదల చేశారు. అత్యుత్తమ 100 ఉన్నత విద్య కళాశాలల్లో తమిళనాడుకు చెందినవి అధికంగా ఉండడం గమనించారు. టీచింగ్/లెర్నింగ్/రిసోర్సెస్ (40 శాతం వేయిటేజ్), రీసర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్(15 శాతం), గ్రాడ్యుయేషన్ అవుట్‌కమ్(25 శాతం), అవుట్‌రీచ్ అండ్ ఇన్‌క్లూజివిటీ(10 శాతం), పర్‌సెప్షన్ (10 శాతం) అనబడే పారామీటర్స్‌ను పరిగణనలోకి తీసుకొని వివిధ కళాశాలలు, యూనివర్సిటీల ర్యాకింగ్స్ నిర్ణయించారు. 2023 ర్యాంకింగ్స్‌లో 2,746 కళాశాలలు మాత్రమే పాల్గొనగా, ఇతర కళాశాలల్లో కనీస వసతులు, సరైన బోధన విధానాలు లేవని స్పష్టం అవుతున్నది.

ఇండియాలో అత్యుత్తమ కళాశాలలు:

అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన 100 కళాశాలల్లో మరండా హౌజ్ కళాశాల(ఢిల్లీ), హిందూ కళాశాల (ఢిల్లీ), ప్రసెన్సీ కళాశాల (చెన్నై), పిఎస్‌జిఆర్ క్రిష్ణమ్మల్ మహిళా కళాశాల(కోయంబత్తూరు), సెయింట్ గ్జావియర్ కళాశాల(కలకత్తా), ఆత్మారామ్ సనాతన్ ధర్మ్ కళాశాల (ఢిల్లీ), లయోలా కళాశాల(చెన్నై), రామకృష్ణ మిషన్ వివేకానంద సెంటినరీ కళాశాల (పశ్చిమ బెంగాల్), కిరోరీమల్ కళాశాల (ఢిల్లీ), లేడీ శ్రీరామ్ మహిళా కళాశాల (ఢిల్లీ) తొలి 10 ర్యాంకులు పొందాయి. తొలి 100 అత్యుత్తమ కళాశాలల్లో తెలంగాణకు చెందిన ఒకే ఒక సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల(హైదరాబాదు)కు 98వ ర్యాంకు లభించడం, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్క కళాశాల కూడా చోటు దక్కించుకోక పోవడం విచారకరం. తొలి 100 ర్యాంకుల్లో తమిళనాడుకు చెందిన 35 కళాశాలలు, ఢిల్లీకి చెందిన 32, కేరళకు చెణదిన 14, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 08 కళాశాలలు ఉన్నాయి. అత్యుత్తమ 100 కళాశాలల్లో తమిళనాడు/ఢిల్లీ/కేరళ/పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 89 శాతం కాలేజీలు ఉండడం విశేషం.

ఇండియాలో అత్యుత్తమ యూనివర్సిటీలు:

ఎన్ఐఆర్ఎఫ్ విడుదల చేసిన అత్యుత్తమ 100 యూనివర్సిటీల జాబితాలో ఐఐఎస్‌సి (బెంగుళూరు), జెఎన్‌యూ (ఢిల్లీ), జామియా మిలియన్ ఇస్లామియా (ఢిల్లీ), జాదవ్‌పూర్ యూనివర్సిటీ (కలకత్తా, పశ్చిమ బెంగాల్), బెనారస్ హిందూ యూనివర్సిటీ (వారణాసి, యూపీ), మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్(మణిపాల్, కర్నాటక), అమ్రిత విశ్వ విద్యాపీఠ్(కొయంబత్తూరు, తమిళనాడు), వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వెల్లూర్, తమిళనాడు), అలిఢడ్ ముస్లిమ్ యూనివర్సిటీ (అలిఘడ్, యూపీ), యునివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (హైదరాబాదు, తెలంగాణ) తొలి 10 ర్యాంకులు పొందాయని తెలుస్తున్నది. తొలి 100 యూనివర్సిటీల జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యూనివర్సిటీ వడ్డేశ్వరం, ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి ఉండగా తెలంగాణకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ, ట్రిపుల్ఐటి హైదరాబాదు మాత్రమే చోటు దక్కించుకున్నాయి.

ఇండియాలో ఉన్నత విద్యా సంస్థల ఓవర్‌ఆల్ ర్యాంకింగ్స్:

ఐఐటి మద్రాస్, ఐఐఎస్సీ బెంగుళూరు, ఐఐటి ఢిల్లీ, ఐఐటి బాంబే, ఐఐటి కాన్పూర్, ఏఐఐఎంఎస్ ఢిల్లీ, ఐఐటి ఖరగ్‌పూర్, ఐఐటి రూర్కీ, ఐఐటి గౌహతి, జెఎన్‌యూ ఢిల్లీలు ఓవర్‌ఆల్ ర్యాంకింగ్స్‌లో తొలి 10 స్థానాలను ఆక్రమించాయి. ఈ జాబితాలోని తొలి 100 సంస్థల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐఐటి హైదరాబాదు, యునివర్సిటీ ఆఫ్ హైదరాబాదు, కె ఎల్ యునివర్సిటీ, ఎన్ఐటి వరంగల్, ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీలు చోటు దక్కించుకున్నాయి.

దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యతో పాటు పరిశోధనల్లో మద్రాస్/ఢిల్లీ/బాంబే/కాన్పూర్/రూర్కీ/ఖరగ్‌పూర్/గౌహతి/హైదరాబాదు ఐఐటిలు, మేనేజ్‌మెంట్‌లో అహమ్మదాబాదు/బెంగుళూరు/కోజికోడ్/కలకత్తా/లక్నో/ఇండోర్ ఐఐఎమ్‌లు తొలి పది స్థానాల్లో ర్యాంకులను దక్కించుకున్నాయి.

ప్రపంచంలోనే అత్యున్నత విశ్వవిద్యాలయాలు:

"క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2023" ప్రకారం ప్రపంచంలోనే అత్యున్నత 10 యూనివర్సిటీల్లో మ్యాసెచ్యూట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటి), యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ యూనివర్సిటీ, క్యాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంపీరియల్ కాలేజ్ లండన్, యూసిఎల్, ఈటిహెచ్ జూరిచ్, యూనివర్సిటీ ఆఫ్ చికాగోలు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ ముందున్నాయి.

భారతంలో ఉన్నత విద్యకు చెందిన అత్యుత్తమ యూనివర్సిటీలు, కళాశాలల్లో తమిళనాడు, ఢిల్లీ, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఇతర భారత రాష్ట్రాలు/యూటీలకు మార్గదర్శనం చేస్తున్నాయి.

పేరుకు గొప్ప, నాణ్యతకు దిబ్బగా మారిన తెలుగు రాష్ట్రాల కళాశాలలు, యూనివర్సిటీలు వెనుకంజలో ఉండడం అత్యంత విచారకరం. యూనివర్సిటీలు, కళాశాలలు నెలకొల్పడంతో ఉన్న శ్రద్ధ వాటి నాణ్యతలను నెలకొల్పడంలో దారుణంగా వెనుకబడి ఉన్నాయి.

రాసి కన్న వాసికి, సంఖ్య కన్న నాణ్యతకు పట్టం కట్టడానికి ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఇదే విధంగా నిర్లక్ష్యం చేస్తే యువభారత యూనివర్సిటీలు, కళాశాలలు నిరుద్యోగాన్ని పెంచి పోషించే కేంద్రాలుగా మాత్రమే మిగిలి పోతాయని తెలుసుకోవాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

94 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఐసీఎంఆర్ సాధించిన ఘన విజయాలను ప్రశంసించిన శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

న్యూఢిల్లీ, జులై 17:భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఈరోజు తన 95 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని న్యూఢిల్లీలోని పూసాలోని నేషనల్ అగ్రికల్చర్ సైన్స్ కాంప్లెక్స్‌లో జరుపుకుంది. కార్యక్రమానికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి, ఐసీఏఆర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక ,పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి కూడా పాల్గొన్నారు.

94 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఐసీఎంఆర్ సాధించిన ఘన విజయాలను శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ప్రశంసించారు. ఆహార ధాన్యాల విషయంలో భారతదేశం మిగులు సాధించి దేశంలో 80 కోట్ల మందికి ఆహారాన్ని అందజేస్తున్నదని అన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచనలు, ప్రోత్సాహంతో రైతులకు మరింత ప్రయోజనం కలిగించేందుకు వ్యవసాయ రంగంలో వివిధ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక అంశాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు. భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత లభిస్తున్నదని మంత్రి తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా చిరు ధాన్యాలకు ప్రాముఖ్యత లభిస్తుందని ఆయన తెలిపారు. రైతులు, శాస్త్రవేత్తల కృషి వల్ల భారతదేశానికి అంతర్జాతీయ వ్యవసాయ రంగంలో లభించిందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తుల ద్వారా ఎగుమతులు ద్వారా లభిస్తున్న ఆదాయం 50 బిలియన్ డాలర్లు దాటిందని మంత్రి చెప్పారు. సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయానికి కేంద్రం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపిన మంత్రి పర్యావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రూ.1500 కోట్ల బడ్జెట్ తో ప్రత్యేక మిషన్ ప్రారంభించామన్నారు.రైతులు, శాస్త్రవేత్తలు చేసిన కృషి వల్ల భారతదేశం ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా ఆహార పదార్థాల ఎగుమతిదారుగా మారిందన్నారు.

పాడి పరిశ్రమ, మత్స్య రంగంలో విప్లవాత్మకమైన అనేక విజయాలు సాధించిన ఐసీఎంఆర్ ని శ్రీ రూపాలా ప్రశంసించారు. వ్యవసాయం నుండి కార్బన్ క్రెడిట్‌లను సంపాదించి అదనపు ఆదాయం ఆర్జించడానికి పరిస్థితి అనువుగా ఉందని శ్రీ పర్షోత్తమ్ పేర్కొన్నారు. 113 ఐసీఎంఆర్ పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన వినూత్న ఆవిష్కరణలతో ఏర్పాటైన ప్రదర్శనను కూడా ఆయన ప్రారంభించారు.

ఐసీఎంఆర్ సాధించిన విజయాలు, వ్యవసాయ రంగానికి సంస్థ అందిస్తున్న సేవలను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి అభినందించారు. ఐదేళ్ల తర్వాత ఐసీఏఆర్ 100 ఏళ్ల మూర్తి చేసుకుంటుందని, శతాబ్ది సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్ణయించుకుని లక్ష్య సాధన కోసం ప్రణాళిక రూపొందించాలని ఆయన సూచించారు.

వ్యవసాయ రంగంలో అపూర్వమైన వృద్ధి నమోదైందని ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్సు పాఠక్ అన్నారు. భారతదేశం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఎగుమతి చేస్తోంది అని ఆయన చెప్పారు. ఐసీఎంఆర్ సాధించిన విజయాలను ఆయన వివరించారు. 346 రకాల ఆహార ధాన్యాలు, 99 రకాల ఉద్యాన పంటల అభివృద్ధి, సమర్థవంతమైన పంట వ్యవస్థ జోన్ల మ్యాపింగ్, 24 పంటలకు ఫర్టిగేషన్ షెడ్యూల్, 28 కొత్త పరికరాలు, యంత్రాలు, కరోనా వైరస్, లంపి వ్యాధి వ్యాక్సిన్‌లు, వంటి కార్యక్రమాలను ఐసీఎంఆర్ విజయవంతంగా అమలు చేసిందన్నారు. 47088 వ్యవసాయ పరీక్షలు నివహించిన సంస్థ నూట సాంకేతిక అంశాలపై 2.99 లక్షల ప్రదర్శనలి నిర్వహించిందని తెలిపారు. వివిధ పరిశ్రమలకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు 58 పేటెంట్లు, 711 టెక్నాలజీ లైసెన్సింగ్ ఒప్పందాలపై సంతకాలు జరిగాయన్నారు. . వాణిజ్యీకరణ కోసం వ్యవసాయ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, సైంటిస్ట్-ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ సమావేశాలు కూడా నిర్వహించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు.

ఐసీఎంఆర్ కార్యదర్శి శ్రీ సంజయ్ గార్గ్ స్వాగత ప్రసంగం తో ప్రారంభమైన కార్యక్రమంలో ఐసీఏఆర్ గవర్నింగ్ బాడీ సభ్యులు, ఐసీఏఆర్ హెడ్ క్వార్టర్స్ సీనియర్ అధికారులు, ఐసీఏఆర్ సంస్థల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రైతులు పాల్గొన్నారు.

వ్యవస్థాపక దినోత్సవాన్ని సాంకేతిక దినోత్సవంగా జరుపుకోవడం ఇదే మొదటిసారి,దీనిలో భాగంగా రైతులు, విద్యార్థులు, వ్యవసాయ పరిశ్రమల ప్రయోజనాల కోసం ఐసీఎంఆర్ ఆవిష్కరణలు ప్రదర్శించడానికి ఒక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ప్రజలు 2023 జూలై 16-18 వరకు సందర్శించవచ్చు.

కేంద్ర ప్రభుత్వ జోక్యంతో దిగొచ్చిన టమాటా టోకు ధర

న్యూఢిల్లీ, జులై 17:దేశంలో టమాటా ధరలు మండిపోతున్న నేపథ్యంలో, టమాటా రేట్లు ఎక్కువగా ఉన్న వివిధ ప్రాంతాల్లో కిలోకు 90 రూపాయల చొప్పున రాయితీపై విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో, టొమాటా టోకు ధరలు తగ్గాయి.

దేశంలోని 500 పైగా ప్రాంతాల్లో పరిస్థితిని మరోసారి అంచనా వేసిన తర్వాత, ఈ రోజు (ఆదివారం, జూలై 16, 2023) నుంచి టామాటాలను కిలోకు 80 రూపాయల చొప్పున విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దిల్లీ, నోయిడా, లఖ్‌నవూ, కాన్పూర్, వారణాసి, పట్నా, ముజఫంపూర్, అరా ప్రాంతాల్లో ఈ రోజు అమ్మకాలు ప్రారంభమయ్యాయి. నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో మార్కెట్ ధరలను బట్టి, రేపటి నుంచి ఈ విక్రయాలను మరిన్ని నగరాలకు విస్తరిస్తారు.

ఆగస్టు 9 నుంచి ఇంజనీరింగ్ రెండో దశ కౌన్సెలింగ్

-ఇంకా భర్తీ కాకుండా మిగిలిన 12,001 సీట్లు

-సివిల్, మెకానికల్ విభాగాలపై విద్యార్థులు అనాసక్తి

హైదరాబాద్, జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కోర్సుల్లో సుమారు 12 వేల సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ విభాగాల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి దశ సీట్ల కేటాయింపు ఆదివారం చేశారు. కన్వీనర్ కోటాలో మొత్తం 82,666 ఇంజనీరింగ్ సీట్లు ఉండగా, ప్రస్తుతం ఇందులో 70,665 సీట్లను కేటాయించారు. ఇంకా 12,001 సీట్లు భర్తీ కాకుండా మిగిలాయి. మొత్తం సీట్లలో 85.48 శాతం భర్తీ అయ్యాయి. 75,708 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 70,665 మందికి సీట్లు కేటాయించారు. ప్రభుత్వ యూనివర్సిటీ కాలేజీల్లో 85.12 శాతం, ప్రైవేట్ యూనివర్సిటీల్లో 75.08 శాతం, ప్రైవేట్ కాలేజీల్లో 85.71 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. 5,576 మంది విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయించారు.

సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 22లోపు ఫీజు చెల్లించి, ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు ఇప్పటికే దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో చేరినట్టయితే ఆ సీటును వదులుకుంటున్నట్టు అండర్‌టేకింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్న ఇంజనీరింగ్ కోర్సులకే విద్యార్థులు మొగ్గు చూపారు.

ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులనే ఎక్కువగా కోరుకున్నారు. మెకానికల్, సివిల్ వంటి కోర్సుల్లో చేరడానికి ముందుకు రావడం లేదు. అలాగే బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, మైనింగ్ ఇంజనీరింగ్, ప్లానింగ్ వంటి కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. 28 సీట్లు ఉన్న ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్, 21 సీట్లు ఉన్న ఎలకా?ట్రనిక్స్ అండ్ టెలికమ్యూనికే షన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. రెండో దశ కౌన్సెలింగ్ ఆగస్టు 9 నుంచి నిర్వహించనున్నారు.

20న జనసేన గూటికి పంచకర్ల రమేశ్‌బాబు

అమరావతి, జులై 17:వైకాపా విశాఖ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన పంచకర్ల రమేశ్‌బాబు జనసేన గూటికి చేరనున్నారు. ఇవాళ మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను పంచకర్ల రమేశ్‌బాబు కలిశారు. పవన్, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో తాజా రాజకీయ పరిణామాలపై పంచకర్ల చర్చించారు. ఈ నెల 20న పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్టు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీలో ఏ బాధ్యత అప్పగించినా సమర్థంగా నిర్వహిస్తానని పంచకర్ల తెలిపారు. రానున్న ఎన్నికల్లో పంచకర్ల రమేశ్‌బాబు పెందుర్తి అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. పంచకర్ల చేరికతో విశాఖలో జనసేన బలం పుంజుకుంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

ఏపి బిసి మహిళా సంఘం మహిళా ఉపాధ్యక్షురాలిగా కే.శుబాషిని

హైదరాబాద్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా కే.శుబాషిని నియమితులైనారు.ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. కే.శుబాషిని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకంటూ గుర్తింపు పొందారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వార మహిళల సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తున్నారు. తూర్పు గోదావరి ఊఖీఅఎ మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతూ మానవ హక్కుల పరిరక్షన కోసం పనిచేస్తున్నారు. శుబాషిని సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆర్.కృష్ణయ్య ఆమెకు ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా సాదికరికత సాదించాలంటే మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అలాంటప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెల్లగలదన్నారు. అనంతరం శుబాషిని మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలను గుర్తించిన ఆర్.కృష్ణయ్య తనకు ఆంధ్ర ప్రదేశ్ బిసి మహిళా సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రము లో బిసి మహిళా సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులుగా కృషి చేస్తానన్నారు.తనకు ఈ పదవి రావడానికి సహక రించిన బిసి సంఘం జాతీయ అధ్యక్షురాలు పద్మలతకు కృతజ్ఞతలు తెలిపారు.

భారత్- యు ఎ ఇ -వాతావరణ మార్పుపై సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జులై 17:భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ (యుఎన్ ఎఫ్ సిసిసి) , పారిస్ ఒప్పందం కింద మౌలిక సూత్రాలు , బాధ్యతలను గౌరవిస్తూ, అంతర్జాతీయ సమిష్టి కార్యాచరణ ద్వారా వాతావరణ మార్పు ప్రపంచ సవాలును పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించారు. వాతావరణ ఆకాంక్ష, డీకార్బనైజేషన్, క్లీన్ ఎనర్జీ పై సహకారాన్ని పెంపొందించడానికి, యుఎన్ ఎఫ్ సిసిసి పార్టీల 28 వ సమావేశం నుండి స్పష్టమైన, అర్థవంతమైన ఫలితాలను పొందడానికి కలిసి పనిచేయడానికి ఇద్దరు నాయకులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

2023లో కాప్ 28కు ఆతిథ్య దేశంగా ఎంపికైన యు ఎ ఇ ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. కాప్ 28 ప్రెసిడెన్సీ చేపడుతున్న సందర్భంగా యు ఎ ఇ కి నరేంద్ర మోదీ పూర్తి మద్దతును ప్రకటించారు. బదులుగా జి -20లో భారత్ నాయకత్వ పాత్ర పోషిస్తున్నందుకు ఆ దేశ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ కు అభినందనలు తెలిపారు.

పారిస్ ఒప్పందం దీర్ఘకాలిక లక్ష్యాలను పరిరక్షించడానికి జాతీయంగా నిర్ణయించిన బాధ్యతలను నెరవేర్చడం, సంఘీభావం , మద్దతును ప్రదర్శించడం ద్వారా ప్రయత్నాలను వేగవంతం చేయాలని ఇరువురు నాయకులు అంతర్జాతీయ సమాజానికి అత్యవసర పిలుపునిచ్చారు. యుఎన్ఎఫ్ సిసిసి, పారిస్ ఒప్పందంలో పేర్కొన్న సూత్రాలు, నిబంధనలను గట్టిగా సమర్థిస్తూ, సమానత్వ సూత్రాలు ఉమ్మడి అయినా భిన్నమైన బాధ్యతలు , సంబంధిత సామర్థ్యాలతో సహా, ప్రతి దేశ విభిన్న జాతీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటుంది.

ప్రపంచ వాతావరణ చర్య కు సంబంధించిన అన్ని ముఖ్యమైన అంశాల పై కాప్ 28 లో ప్రతిష్టాత్మక, సమతుల్య , అమలు-ఆధారిత ఫలితాలను సాధించాల్సిన ఆవశ్యకతను ఇరువురు నాయకులు నొక్కి చెప్పారు; అంటే వాతావరణ ఫైనాన్స్ తో సహా ఉపశమనం, అనుసరణ, నష్టం , ధ్వంసం ఇంకా అమలు మార్గాలు. ఈ ఫలితాల సాధనలో అన్ని పార్టీలు నిర్మాణాత్మకంగా పాల్గొని సంఘీభావాన్ని ప్రదర్శించాలని నేతలు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా, గ్లోబల్ స్టాక్ టేక్ (జిఎస్ టి) ప్రాముఖ్యతను , పారిస్ ఒప్పందం లక్ష్యాలను సాధించడానికి ప్రపంచ సమిష్టి కార్యాచరణ పరిశీలన కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం సిఓపి 28 లో దాని విజయవంతమైన ముగింపును ఇరువురు నాయకులు ప్రముఖంగా ప్రస్తావించారు. కాప్ 28 వద్ద గ్లోబల్ స్టాక్ టేక్ సమతుల్య విధానాన్ని అమలు చేయడం ప్రాముఖ్యతను వారు నొక్కిచెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అధిక ఆర్థిక , మద్దతు సమీకరణతో సహా తమ జాతీయ కట్టుబాట్లను బలోపేతం చేయడానికి జిఎస్ టి ఫలితాలను ఉపయోగించుకోవాలని దేశాలకు పిలుపునిచ్చారు. కన్వెన్షన్, పారిస్ ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు మద్దతు ఇవ్వడంలో అంతర్జాతీయ సహకారం ఆవశ్యకతను కూడా వారు నొక్కి చెప్పారు.

వాతావరణ ప్రభావాల నేపథ్యంలో అభివృద్ధి చెందుతున్న దేశాల అనుసరణ సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఇరువురు నేతలు స్పష్టం చేశారు. ఆహార వ్యవస్థలను మార్చడం, నీటి నిర్వహణ, మడ అడవులతో సహా సహజ కార్బన్ సింక్‌లను రక్షించడం, జీవవైవిధ్య పరిరక్షణ, సుస్థిర వినియోగం , ప్రజారోగ్యాన్ని రక్షించడం వంటి కీలక రంగాలపై దృష్టి సారించి, అనుసరణపై ప్రపంచ లక్ష్యాన్ని (జిజిఎ) అభివృద్ధి చేయడంలో స్థిరమైన పురోగతి అనివార్యమని తెలిపారు.

పారిస్ ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా వాతావరణ మార్పుల అత్యంత ప్రతికూల ప్రభావాలకు సమర్థవంతంగా ప్రతిస్పందించడానికి దుర్బల సమాజాలకు మద్దతు ఇవ్వడంలో అంతర్జాతీయ సహకారం ఆవశ్యకతను ఇరువురు నాయకులు నొక్కి చెప్పారు.

ఈ విషయంలో, నష్టం , ధ్వంసం సమస్యలపై స్పందించే ప్రయత్నాలను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ఇరువురు నాయకులు వివరించారు. సిఓపి 28 చేసిన నష్టం , ధ్వంసం సహాయ నిధి , నిధుల ఏర్పాట్లను అమలు చేయాలని పార్టీలను కోరడం ద్వారా వాతావరణం యొక్క ప్రతికూల ప్రభావాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని వారు తెలియచేశారు.

పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, వినియోగం , నిల్వ సాంకేతికతలు, ఇంధన సామర్థ్యం , ఇతర తక్కువ కార్బన్ పరిష్కారాలలో పెట్టుబడులు స్థిరమైన ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించడానికి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని ఇరువురు నాయకులు పేర్కొన్నారు. ఉద్గారాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, తగ్గించడానికి అన్ని సాంకేతిక పరిజ్ఞానాలకు మద్దతు ఇవ్వడం , మోహరించడం ఆవశ్యకతను నాయకులు నొక్కి చెప్పారు, అదే సమయంలో సమగ్ర సుస్థిర అభివృద్ధికి దోహదపడే న్యాయమైన మార్పును నిర్ధారిస్తారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు కీలకమైన సాంకేతిక పరిజ్ఞానం లభ్యత,ప్రవేశం,అందుబాటును నిర్ధారించే దిశగా ప్రయత్నాలను రెట్టింపు చేయాలని ఇరువురు నేతలు అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.వాతావరణ మార్పుల చట్రంలో న్యాయమైన ఇంధన మార్పు ప్రాముఖ్యతను ఇరువురు నాయకులు నొక్కిచెప్పారు, ఇది మూడు సమాన ముఖ్యమైన స్తంభాలపై ఆధారపడి ఉంది: ఇంధన భద్రత , ప్రాప్యత,

శ్రీ కృష్ణదేవరాయల వర్సిటీ స్నాతకోత్సవం.. హాజరైన గవర్నర్ నజీర్

అమరావతి, జులై 17:శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం ఉదయం కన్నులపండుగగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజయ్యారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్వేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, సెంటర్ యూనివర్సిటీ విసి ఘోరీ, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్. జికే, ఎస్కేయు రిజిస్ట్రార్ లక్ష్మయ్య, డిన్స్ నాగభూషణం రాజు, జీవి.రమణ, శివకుమారి, ఎమ్మెల్సీ మంగమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్పర్సన్ హరిత, డిగ్రీ కలశాలల ప్రిన్సిపాల్స్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పట్టభద్రులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు

న్యూఢిల్లీ/బెంగళూరు జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశంలో రానున్న సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పావులు కదుపుతున్నాయి. నేడు, రేపు పోటాపోటీగా అధికార విపక్షాల కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఈరోజు, రేపు బెంగళూరులో విపక్షాలు భేటీ అవుతుండగా, రేపు ఢిల్లీలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరగనుంది. ఇవి రెండూ కీలక సమావేశాలే కావడం గమనార్హం. విపక్షాల సమావేశానికి 26 పార్టీలకు ఆహ్వానం అందింది. ఎన్డీయే కూటమి సమావేశానికి సుమారు 30 పార్టీలకు ఆహ్వానం అందినట్లు సమాచారం. విపక్ష భేటీలో కూటమికి కొత్త పేరు, సమన్వయకర్తల నియామకం, సీట్ల సర్దుబాటు కోసం కమిటీల ఏర్పాటుపై ప్రధానంగా చర్చ జరగనున్నట్లు తెలిసింది.ఢిల్లీ ఆర్డినెన్స్, యూసీసీ, ద్రవ్యోల్బణం, విదేశాంగ విధానం, నిరుద్యోగం తదితర అంశాలపై మోదీ ప్రభుత్వాన్ని చుట్టుముట్టే వ్యూహంపైనా విపక్ష నేతలు చర్చించనున్నారు. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ ఇప్పటికే మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మద్దతిచ్చిన నేపథ్యంలో విపక్ష భేటీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా హాజరవుతుండటం విశేషం. అయితే.. ఈ మొత్తం ఎపిసోడ్‌లో కర్ణాటకకు చెందిన జేడీఎస్ పార్టీ వైఖరి అంతుచిక్కడం లేదు. బీజేపీతో జేడీఎస్ మైత్రి ఏర్పాటు చేసుకుంటుందనే ప్రచారం నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి సోమవారం ఢిల్లీ వెళుతున్నారనే చర్చ జోరందుకుంది. శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి తర్వాత జేడీఎస్‌తో కలసి వెళ్లాలనే ప్రయత్నాలు సాగుతున్న విషయం తెలిసిందే.

టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవింద్‌పై వైసీపీ దాడికి యత్నం.. ఉద్రిక్త

పల్నాడు జిల్లా జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. నరసరావు పేట టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవింద్‌పై వైసీపీ దాడికి యత్నించింది. ఈ దాడిలో అరవింద్ బాబు కారు ధ్వంసం కాగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు ఇంటిపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. వైసీపీ వర్గీయులు దాడి చేసి కిటికీలు, ఫర్నిచర్‌ను పగలగొటారు. నిన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డిపై విలేకరుల సమావేశంలో చల్లా సుబ్బారావు పలు అవినీతి ఆరోపణలు చేశారు. కోటప్పకొండ రోడ్డులో ఒక ఇంటిని సుబ్బారావు ఆక్రమించాడని వైసీపీ వర్గీయులు ఆరోపిస్తున్నారు. టీడీపీ – వైసీపీ వర్గీయులు పరస్పరం రాళ్ల దాడికి దిగారు. అరవింద్ బాబు డ్రైవర్‌పై వైసీపీ వర్గీయులు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనతో సుబ్బారావు ఇంటికి టీడీపీ కార్యకర్తలు, ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద్ బాబు చేరుకున్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు
పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో
జాలాది రత్నసుధీర్ రచించిన కథాసంకలనం

మనసు పలికిన ...

ఆవిష్కరణ సభ

సభాధ్యక్షత : శ్రీ.సి.ఎస్. రాంబాబు (కథారచయిత)
ముఖ్య అతిథి - ఆవిష్కర్త : ఆచార్య కొలకలూరి ఇనాక్ (పూర్వ ఉపకులపతి - శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం) పద్మశ్రీ పురస్కార గ్రహీత
ఆత్మీక అతిథులు : శ్రీ.ఎ. దినకర బాబు, ఐపిఎస్. రిటైర్డ్
శ్రీ విహారి, రచయిత, విమర్శకులు
శ్రీ గుడిపాటి, ఎడిటర్, పాలపిట్ట, సాహిత్య మాసపత్రిక

వేదిక
రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ (మొదటి అంతస్థు), హైదరాబాద్

సమయం : 21-07-2023, శుక్రవారం, సాయంత్రం 6.00 గంటలకు

కిషన్ రెడ్డి కి కమలం నేతలు ఫిస్ట్ ఝులాక్

హైదరాబాద్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టిఫిన్ బైఠక్ సమావేశాలను కమలం పార్టీ నేతలు లైట్ తీసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆదివారం టిఫిన్ బైఠక్ సమావేశాలను బీజేపీ ఏర్పాటు చేసింది. 119కి గాను.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యనేతలు పాల్గొంటారని బీజేపీ ప్రకటించింది. కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా బీజేపీ టిఫిన్ బైఠక్ సమావేశాల హడావుడి కన్పించలేదు. అక్కడక్కడా ఆదివారం నామమాత్రంగా కార్యక్రమాలను పార్టీ నేతలు నిర్వహించారు. కిషన్ రెడ్డి అధ్యక్షుడైన తర్వాత జరిగిన మొదటి సమావేశాన్నే కమలం పార్టీ నేతలు లైట్ తీసుకోవడం గమనార్హం. నాయకుల తీరుపై కమలం పార్టీలో చర్చ జరుగుతోంది. అధ్యక్షుడి మార్పు తర్వాత కూడా కమలం పార్టీ నేతల్లో మార్పు కన్పించలేదు.

న్యూఢిల్లీ జాతీయ జంతు ప్రదర్శన కేంద్రంలో ప్రపంచ పాముల దినోత్సవం

న్యూఢిల్లీ, జులై 17:న్యూఢిల్లీ జాతీయ జంతు ప్రదర్శన కేంద్రంలో ఆదివారం (16.07.2023) ప్రపంచ పాముల దినోత్సవం నిర్వహించారు. ప్రపంచ పాము దినోత్సవం యొక్క ఉద్దేశ్యం.. భారత దేశంలోని పాముల గురించి, పాములపై గల అవిశ్వాసాలను దూరం చేయడం, మన పర్యావరణ వ్యవస్థలో పాముల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం. ఈ చర్యల ద్వారా పాములను రక్షించడం. ఈ సందర్భంగా పాముల పరిరక్షక నిబ్బంది రెప్‌టైల్ హౌస్‌లో కేజ్ ఫర్నీచర్‌ను ఏర్పాటు చేసి ఎన్‌రిచ్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాము గృహాల లోపల కూడా మొక్కలు నాటారు.

సరీసృపాల గృహంలో సుమారు 350 మంది సందర్శకులు మరియు చిన్న పిల్లలతో మిషన్ లైఫ్‌ని అనుసరించి పాములు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి సంభాషించారు. రెప్టైల్ హౌస్ వాక్ నిర్వహించబడింది మరియు సందర్శకులు పాము సంరక్షకులతో సంభాషించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సందర్శకులు ఉత్సాహంగా పాల్గొని.. పాముల సంరక్షణలో జూ పాత్రను తెలుసుకున్నారు. సరీసృపాలపై సాహిత్యం కూడా సందర్శకులకు పంపిణీ చేయబడింది. ప్రస్తుతం నేషనల్ జూలాజికల్ పార్క్‌లో 07 జాతులకు చెందిన 31 పాములు ఉన్నాయి.

రైతుల జోలికొస్తే ఊరుకునేది లేదు.. తగిన బుద్ధి చెప్పాల్సిందే: ఎమ్మెల్యే వివేకా

హైదరాబాద్, జులై 17: రైతుల మీద ఎనలేని ప్రేమను ఒలకబోస్తూ, ఒకవైపు బూటకపు వాగ్దానాలు చేస్తూనే, మరోవైపు ఉచిత విద్యుత్ వద్దని చెబుతున్న కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీరుపై మండిపడ్డారు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద. ప్రజలు, రైతులు రేవంత్‌రెడ్డి తీరును గమనిస్తున్నారని, తగిన సమయంలో తగినట్టు బుద్ధి చెబుతారని అన్నారు. ఇవ్వాల (సోమవారం) మీడియాతో మాట్లాడిన వివేకా పలు అంశాలను లేవనెత్తారు.

కాంగ్రెస్ పార్టీలో నియంతలా మారిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలంతా నిశితంగా గమనిస్తున్నారన్నారు. వారి తీరును ఖండిస్తూ , కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగట్టాలన్నారు.

రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీది రైతు విధ్వంస ఆలోచనలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రైతుల తెరువుకు వచ్చే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలను కోరారు.

రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న రైతు సంక్షేమ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాష్ట్రం నుండి తరిమికొట్టే సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే వివేకా ఈ సందర్భంగా గుర్తు చేశారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీది అన్నదాతల సంక్షేమ పాలన అని.. దేశంలో కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలలో కూడా కేసీఆర్ వంటి రైతు సంక్షేమ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాగ్దానాలను దమ్ముంటే వారు పాలిస్తున్న రాష్ట్రాలలో ముందుగా అమలు చేసి చూపించాలని సవాల్ చేశారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఏనాడు ఈ వ్యతిరేకించని రేవంత్‌రెడ్డి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారనే విషయం అర్థం చేసుకోలేనంత స్థితిలో ప్రజలు లేరని వివేకానంద అన్నారు. అన్నదాతల జోలికొస్తే ఆగం కాకతప్పదని నిరూపిద్దామని ఈ సందర్భంగా రైతులను కోరారు.

మూడవ సింగపూర్ - ఇండియా హ్యాకథాన్ విజేతలను సన్మానించిన కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, సింగపూర్ ఉపప్రధాని లారెన్స్ వాంగ్

న్యూఢిల్లీ, జులై 17:భారత ప్రభుత్వ విద్య, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, సింగపూర్ ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ లారెన్స్ వాంగ్ గుజరాత్ లోని గాంధీనగర్ లో 3వ సింగపూర్ – ఇండియా హ్యాకథాన్ విజేతలను సత్కరించారు.

భారత విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ), సింగపూర్ కు చెందిన నాన్యాంగ్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం (ఎన్ టి యు, సింగపూర్) సంయుక్తంగా సింగపూర్–ఇండియా హ్యాకథాన్ మూడవ ఎడిషన్ ను నిర్వహించాయి.

ఈ హ్యాకథాన్ లో నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, ఎమిటీ యూనివర్శిటీ, ద్వారకాదాస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు సృష్టించిన ఇన్సైడర్ ట్రేడింగ్ అనుమానితులను గుర్తించడంలో రెగ్యులేటర్లకు సహాయపడే ఒక సాధనం–మొదటి విద్యార్థి బహుమతిని గెలుచుకుంది.

స్టార్టప్ కేటగిరీలో టాప్ విన్నర్ గా నిలిచిన హక్‌రక్ష్ 2.8 మిలియన్ల మంది భారతీయులు ప్రభుత్వ సంక్షేమ సేవల్లో 700 మిలియన్ డాలర్లను అన్ లాక్ చేయడానికి వీలు కల్పించినందుకు గానూ అవార్డు గెలుచుకున్నారు. గుజరాత్ లోని ఐఐటీ గాంధీనగర్ లో జీ20 ప్రెసిడెన్సీ ఆధ్వర్యంలో జరిగిన ఈ హ్యాకథాన్ ఫైనల్ లో భారత్, సింగపూర్ కు చెందిన అత్యుత్తమ స్టార్టప్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

600 మందికి పైగా విద్యార్థులు, స్టార్టప్ లు, ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు, కార్పొరేట్లు, విద్యావేత్తలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ విజ్ఞానమే శక్తి అని అన్నారు. ఎస్ఐహెచ్ వంటి చొరవలు విజ్ఞాన మార్పిడిని సులభతరం చేయడానికి , మన రెండు దేశాల యువత లో సృజనాత్మక సామర్థ్యాన్ని వెలికితీయడానికి ఒక అద్భుతమైన మార్గం అని అన్నారు. ఆ దిశగా ముందుకు సాగడానికి , సాధారణ సామాజిక సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడానికి పరిధులకు అతీతంగా హ్యాకథాన్ సంస్కృతిని తీసుకెళ్లాలని అన్నారు. విజ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణల శక్తితో భారత్, సింగపూర్ దేశాలు రెండూ భవిష్యత్తు కోసం మెరుగ్గా సిద్ధం కావడానికి, పరస్పర ప్రగతి సాధించడానికి, ప్రపంచ అభివృద్ధి ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాయని శ్రీ ప్రధాన్ అన్నారు.

ఆధునిక అభివృద్ధి అనేది విజ్ఞానం, పరిశోధన, సృజనాత్మకత అనే మూడు అక్షాలపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు. విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థగా సింగపూర్ గత 30-40 ఏళ్లలో విజ్ఞానం, విద్యలో నైపుణ్యం ద్వారా రూపాంతరం చెందిందని శ్రీ ప్రధాన్ అన్నారు.

ఎన్ ఇ పి 2020 ద్వారా భారతదేశం విజ్ఞాన ఆధారిత సమాజంగా మారడంలో గొప్ప పురోగతి సాధించిందని, రాబోయే 25 సంవత్సరాల అమృత్ కాల్ భారతదేశానికి వాగ్దానం , సామర్థ్యాలతో నిండి ఉందని, సింగపూర్–ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాల ద్వారా సన్నిహిత సహకారం రెండు దేశాల మధ్య విజ్ఞాన బదిలీకి సహాయపడుతుందని శ్రీ ప్రధాన్ నొక్కి చెప్పారు.

సింగపూర్ ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ లారెన్స్ వాంగ్ మాటాడుతూ, సింగపూర్–ఇండియా హ్యాకథాన్ ప్రత్యేకమైనది , విలువైనదని, ఇరు దేశాల నాయకుల మద్దతు ఉందని, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మోడీ దార్శనికత నుండి ఇది రూపు దిద్దుకుందని అన్నారు. పోస్ట్ (కోవిడ్ -19) మహమ్మారి అనంతరం తొలిసారి గాంధీనగర్ కు వచ్చినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి హ్యాకథాన్ మన ఉత్తమ యువతను, వారిఆలోచనలను ఏకతాటిపైకి తెస్తుందని అన్నారు.

ఫైనాన్షియల్ ఫ్రాడ్ డిటెక్షన్, ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ అండ్ క్రెడిట్ ఆఫరింగ్, సీ లెవల్ రైజ్ అండ్ కోస్టల్ ఫ్లడ్, ఫుడ్ రీసైక్లింగ్ ఆప్టిమైజ్ చేయడం, కార్బన్ ఫుట్ ప్రింట్ మానిటరింగ్, సింగపూర్–ఇండియా ట్రేడ్ కనెక్టివిటీని పెంచడం అనే ఆరు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లకు పరిష్కారాలను ప్రదర్శించడానికి ఈ హ్యాకథాన్ లో బృందాలు పోటీ పడ్డాయి.

ఈ ఏడాది సింగపూర్–ఇండియా హ్యాకథాన్ ఎన్టీయూ సింగపూర్, ఐఐటీ గాంధీనగర్ వంటి పరిశోధనలను విస్తృతంగా నిర్వహించే విద్యా సంస్థలను మాత్రమే కాకుండా, ప్రపంచంలోని అత్యంత క్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ప్రభావితం చేసే స్టార్టప్ లను ఏర్పాటు చేయడంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మార్గ నిర్దేశం చేయడానికి రెండు దేశాలకు చెందిన ప్రముఖ కార్పొరేట్లు , ప్రభుత్వ రంగాన్ని కూడా ఏకతాటిపైకి తెచ్చిందనిఆయన అన్నారు.

శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ , శ్రీ లారెన్స్ వాంగ్ ఈ సందర్భంగా 'పాఠశాలలు నుండి నైపుణ్యాల వరకు' మొదలుకొని అన్ని రంగాలలో పరస్పర భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయడంపై అర్థవంతమైన సంభాషణలు జరిపారు.

భారత దేశ ప్రాధాన్యాలు అయిన పాఠశాలల్లో వృత్తి విద్యను ఏకీకృతం చేయడం, క్లిష్టమైన నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం, భవిష్యత్తుకు దోహదపడే శ్రామిక శక్తి, విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు ,శిక్షకుల సామర్థ్యాన్ని పెంపొందించడం, పరిశోధన ఆవిష్కరణ లో సహకారం గురించి మంత్రులు చర్చించారు.

విద్య, నైపుణ్యాభివృద్ధిలో సహకారం కోసం జీ–టు–జీ అవగాహన ఒప్పందాన్ని ఖరారు చేసి సంతకం చేయాలని, పరస్పరం ఉత్తమ పద్ధతులను చేర్చడానికి , మన భవిష్యత్ తరాలకు విజ్ఞానం , నైపుణ్యాల భాగస్వామ్యం పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్ ను ఏర్పాటు చేయాలని వారు తీర్మానించారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2018లో సింగపూర్ అధికారిక పర్యటన లో తొలి సింగపూర్ –ఇండియా హ్యాకథాన్ ను ప్రారంభించారు. 2018లో సింగపూర్ లోనూ, 2019లో భారత్ లోని ఐఐటీ మద్రాస్ లోనూ గత రెండు ఈవెంట్ లు జరిగాయి.

భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మూడవ హ్యాకథాన్ సందర్భంగా లిఖితపూర్వక సందేశాన్ని పంపారు, "ఎన్ టియు సింగపూర్–ఇండియా హ్యాకథాన్ 2023 గురించి తెలుసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. భారత్ జీ20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో ఈ హ్యాకథాన్ ను నిర్వహించడం గమనార్హం. జి 20 ప్రెసిడెన్సీ మంత్రం, 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు', ఇది వసుధైక కుటుంబం అనే పురాతన భారతీయ భావనకు సంకేతం. అంటే ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం. భాగస్వామ్య భవిష్యత్తును నిర్మించడానికి కలిసి రావడమే ఈ దార్శనికత సారాంశం. సింగపూర్–ఇండియా హ్యాకథాన్ ఈ ఉదాత్త ఆలోచనను ప్రతిబింబించే కార్యక్రమం" అని ప్రధానమంత్రి తమ సందేశం లో పేర్కొన్నారు.

సింగపూర్ ఇండియా హ్యాకథాన్ లో పాల్గొన్న విద్యార్థులు, స్టార్టప్ లతో శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ముచ్చటించారు. ప్రజల జీవితంలో సానుకూల ప్రభావాన్ని చూపాలని, ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ద్వారా ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చాలనే వారి అభిరుచిని ఆయన ప్రశంసించారు.

వచ్చే 4-5 ఏళ్లలో స్టార్టప్‌లు 10 రెట్లు పెరుగుతాయి: ఎంఓఎస్ రాజీవ్ చంద్రశేఖర్



న్యూఢిల్లీ, జులై 17:కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్, యునికార్న్స్, స్టార్టప్‌లను నిర్మించడంలో భారతదేశం అద్భుతమైన పురోగతి సాధించిందని అన్నారు. ఏఐ, వెబ్ 3, డీప్ టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో మన వారు ప్రవేశించడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. హైదరాబాద్‌లో జరిగిన జెఐటిఓ ఇంక్యుబేషన్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (జెఐఐఎఫ్) 6వ ఫౌండేషన్ డే, ఇన్వెస్టర్స్/స్టార్టప్ కాన్క్లేవ్‌లో మంత్రి మాట్లాడుతూ, పరిశ్రమల ప్రముఖులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలతో పాలుపంచుకున్నారు.

2014 నుండి భారతదేశం పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించిందని శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఐటీపై దృష్టి కేంద్రీకరించడం నుండి, రాబోయే 4-5 సంవత్సరాలలో స్టార్టప్‌లు, యునికార్న్‌ల కోసం గణనీయమైన వృద్ధిని సాధిస్తుందని మంత్రి తెలిపారు.

"2014లో, మన దేశం టెక్ ల్యాండ్‌స్కేప్ ఐటీ వరకు మాత్రమే పరిమితమైంది. అయినప్పటికీ, అప్పటి నుండి, డీప్ టెక్, ఏఐ, డేటా ఎకానమీ, సెమికండక్టర్ డిజైన్, మైక్రోఎలక్ట్రానిక్స్, అధిక–పనితీరు గల కంప్యూటింగ్ వంటి వివిధ డొమైన్‌లలో అవకాశాలు ఉద్భవించాయి. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత వల్ల ఒకప్పుడు మొత్తం టెక్ స్పేస్‌లో మూడింట ఒక వంతు మాత్రమే ఇప్పుడు విస్తరించింది, ఇది యునికార్న్‌లు, స్టార్టప్‌లకు అపారమైన సామర్థ్యాన్ని అందిస్తుంది. 108 యునికార్న్స్ నుండి మనం రాబోయే 4-5 సంవత్సరాలలో 10,000 కి చేరుకుంటామని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ప్రస్తుతం భారతదేశంలో లక్షకు పైగా స్టార్టప్‌లు ఉన్నాయని, అది 10 రెట్లు పెరుగుతాయని మంత్రి చెప్పారు.

నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి పరిశ్రమ, ప్రభుత్వం మధ్య సహకార ప్రయత్నాలను శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ప్రశంసించారు. నైపుణ్యం లేని జనాభాలో గణనీయమైన భాగం ఎదుర్కొంటున్న చారిత్రక సవాళ్లను గుర్తించిన మంత్రి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్కిల్ ఇండియా చొరవ పరివర్తన ప్రభావాన్ని నొక్కి చెప్పారు.

పెద్ద, చిన్న సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా, ప్రభుత్వం ఇప్పుడు అవసరమైన నైపుణ్యాలను గుర్తించడానికి దగ్గరగా పనిచేస్తుందని, విద్యాసంస్థలు, సంఘాలు, కార్పొరేషన్ల క్రియాశీల ప్రమేయంతో సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు."2014లో 4 మంది భారతీయుల్లో 3 మంది నైపుణ్యం లేనివారు ఉన్నారు. నిపుణులు నైపుణ్యం లేకుండా ప్రతి సంవత్సరం వర్క్‌ఫోర్స్‌లో చేరారు, చాలా సంవత్సరాలుగా మనకు చాలా మంది తెలివైన వ్యక్తులు ఉన్నప్పటికీ వారు విదేశాలకు వెళ్లిపోయారు. సమాజంలోని ఉన్నత వర్గానికి విద్య, నైపుణ్యాలు అందుబాటులో ఉన్నాయి మిగిలిన వారు ఒంటరిగా, వారి స్వంతంగా జీవించడానికి మిగిలిపోయారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్కిల్ ఇండియా దీనిని తిప్పికొట్టింది. పెద్ద, చిన్న కంపెనీల భాగస్వామ్యంతో పరిశ్రమతో కలిసి పని చేస్తూనే ఉన్నాము, నెట్‌వర్క్ అకాడెమియా ద్వారా అభివృద్ధి చేసిన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ఈ నైపుణ్యాలు, ప్రభుత్వ భాగస్వాములు ఏమిటో వారు మాకు తెలియజేస్తారు. కమ్యూనిటీ, కార్పొరేట్ భాగస్వామ్యాలు స్టార్టప్‌లకు చాలా ముఖ్యమైన అంశాలు, "అని మంత్రి తెలిపారు

కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని 26న చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ జులై 26 చలో ఢిల్లీ పోస్టర్ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేనేలేదు 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్ప కూలినప్పుడు రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ ఒకటిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ అంశంపై రాజ్యసభ సభ్యులను పార్లమెంటు సభ్యులను కూడగట్టి పార్లమెంట్లో కొట్లాడుతానని అన్నారు. కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పాలన చేస్తున్న ప్రజా ప్రతినిధులారా పార్లమెంటులో ఈ అంశంపై మాట్లాడకపోతే ప్రజా ప్రతినిధులపై ప్రజాపూరు తప్పదని హెచ్చరించారు జులై 26న ఢిల్లీ వెళ్దాం రండి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేంతవరకు యుద్ధం చేద్దాం రండి ఢిల్లీలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ శ్రీ కృష్ణ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారులు ఆళ్ల రామకృష్ణ కొల్లి నాగేశ్వరరావు జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఎరుకల మహేందర్ గౌడ్ ఇడపాక సురేష్ నర్రా ప్రవీణ్ కోడిదల నరేష్ జేరిపోతుల ప్రశాంత్ ఘనపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు

స్వదేశ్ యోజన కింద రూ. 190 కోట్ల నది దేవిక పునరుజ్జీవన ప్రాజెక్ట్ ఓ ప్రత్యేకమైన మతపరమైన పర్యాటక సర్క్యూట్‌ను అందించబోతోంది : డా. జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 17:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు మాట్లాడుతూ " ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రత్యేకించి ఉధంపూర్ సెక్టార్‌లో కత్రా మరియు రియాసి కూడా ఒక ప్రత్యేకతను అందించబోతోంది. రూ. 190 కోట్ల రివర్ దేవికా పునరుజ్జీవన ప్రాజెక్ట్, రూ. 100 కోట్ల మంటలై ప్రాజెక్ట్, స్వరాజ్య యోజన కింద మన్సార్ సరస్సు, సుధ్ మహదేవ్, సురిన్సర్ మొదలైన వాటి ద్వారా సమీకృత అభివృద్ధితో మతపరమైన పర్యాటక సర్క్యూట్ రూపుదిద్దుకుంటోంది" అని చెప్పారు.

ఉధంపూర్ జిల్లా యంత్రాంగంతో మంతలైలో జరిగిన సమీక్షా సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ విషయం చెప్పారు.

నేటి సమావేశం వేదికగా ఉన్న మంటలై ప్రాజెక్ట్ గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రస్తావిస్తూ.. ఈ ప్రాజెక్టును మొదటగా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి యోగగురువుగా ఉన్న దివంగత ధీరేంద్ర బ్రహ్మచారి ప్రారంభించారని మరియు భూమిని లీజుకు తీసుకున్నారని చెప్పారు. అయితే ప్రాజెక్ట్ మధ్యలో ధీరేంద్ర బ్రహ్మచారి విమాన ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించారు మరియు అప్పటి నుండి వరుసగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు దీనికి శ్రద్ధ చూపలేదు మరియు దానిని శిథిలావస్థకు మార్చాయి. అయితే, 2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ప్రాజెక్టు పునరుద్ధరించబడిందని, ఇప్పుడు ఈ ప్రదేశంలో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్ కమ్ టూరిస్ట్ రిసార్ట్ వచ్చిందన్నారు. ఇన్నాళ్లూ ఎవరూ పట్టించుకోకుండా ఉండిపోయిన దేవిక నది కూడా ఇదే విధంగా ఉంది మరియు మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మాత్రమే ఉత్తర భారతదేశంలో మొట్టమొదటిసారిగా నదీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ దేవిక నది పునరుద్ధరణ మరియు సుందరీకరణ కోసం ఆమోదించబడిందని చెప్పారు.

ఇంకా వివరిస్తూ డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ పవిత్ర పట్టణమైన కత్రా వైష్ణో దేవికి 2014లో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైల్వే స్టేషన్ వచ్చిందని, ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం జాతీయ ప్రసాద్ పథకంలో చేర్చబడిందని అన్నారు. అంతేకాకుండా అంతర్ మోడల్ స్టేషన్, సుదర్శన్ దేవ్ పవిత్ర ప్రదేశం కూడా 2014 తర్వాత మాత్రమే దృష్టిని ఆకర్షించింది మరియు ఇప్పుడు కనెక్టివిటీని సులభతరం చేయడానికి ప్రత్యామ్నాయ జాతీయ రహదారి నిర్మాణంలో ఉందని వివరించారు. మంటలై మరియు మన్సార్‌లు ఇప్పటికే అధికారిక టూరిస్ట్ సర్క్యూట్‌లో చేర్చబడుతుండగా, శివ ఖోరీ కూడా రాబోయే కాలంలో దానిలో భాగమవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు.

కిష్ట్వార్ జిల్లాలోని తీర్థయాత్ర మచైల్ యాత్రలో కనీస సౌకర్యాలు లేవని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గత 9 సంవత్సరాలలో యాత్రలో టాయిలెట్లు మరియు మొబైల్ టవర్లు అందించబడ్డాయని మరియు విద్యుత్ సరఫరా లేనప్పుడు ప్రత్యేకమైన సోలార్ పవర్ ప్లాంట్ కూడా అందించబడిందని చెప్పారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం దేశంలోని పురాతన మతపరమైన పర్యాటక ప్రదేశాల నిధితో ఆశీర్వదించబడిందని, ఈ మతపరమైన పర్యాటక ప్రదేశాలను సులభంగా సంరక్షించడం మరియు అభివృద్ధి చేయడం ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో సాధ్యమైందని అన్నారు. అలాగే దేశంలో మతపరమైన తీర్థయాత్ర మరియు మతపరమైన పర్యాటక పునరుద్ధరణ జరుగుతోందని వివరించారు.

ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం మౌలిక సదుపాయాల కల్పనలో అద్భుతంగా ఉందని, దేశంలోనే అత్యుత్తమంగా అనుసంధానించబడిన నియోజకవర్గమని, గత తొమ్మిదేళ్లలో అద్భుతమైన అభివృద్ధిని సాధించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఢిల్లీ కత్రా ఎక్స్‌ప్రెస్ హైవే, చారిత్రాత్మకమైన కామాఖ్య (అస్సాం) నుండి కత్రా (వైష్ణో దేవి) రైలు 2,000 కి.మీ కంటే ఎక్కువ దూరం ప్రయాణించి, రెండు ముఖ్యమైన మతపరమైన గమ్యస్థానాలను కలుపుతోందని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వంటివి జమ్మూ మరియు కాశ్మీర్‌లో మతపరమైన పర్యాటకానికి ప్రోత్సాహం అందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందించిన ఉత్తమ బహుమతులలో ఒకటని డాక్టర్ జితేంద్ర సింగ్ జోడించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని మతపరమైన పర్యాటక సర్క్యూట్ ఈ ప్రాంత అభివృద్ధి మరియు పురోగతిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని చెప్పారు. భారతదేశ వ్యాప్తంగా ఉన్న యాత్రికులు ఈ మతపరమైన ప్రదేశాలను సందర్శించాలన్న ఆకాంక్షను కలిగి ఉన్నారని చెప్పారు. భారతదేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుండే ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న మతపరమైన ప్రదేశాలను సురక్షితమైన, సమర్థవంతమైన మరియు సౌకర్యవంతమైన నెట్‌వర్క్‌తో అనుసంధానించాలనే ఆలోచనను ముందుకు తెచ్చారని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

ప్రసాద్ స్కీమ్ 'తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్' తీర్థయాత్రలను ప్రాధాన్యతాబద్ధంగా, ప్రణాళికాబద్ధంగా మరియు స్థిరమైన పద్ధతిలో ఏకీకృతం చేయడం ద్వారా పూర్తి మతపరమైన పర్యాటక అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించబడిందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్నఈ పథకం ద్వారా మతపరమైన పర్యాటకం ఏర్పడిందని తెలిపారు. ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గం దీనికి ఉత్తమ ఉదాహరణ అని అన్నారు.

ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా ఈ మతపరమైన పర్యాటక ప్రదేశాల్లో పనులను వేగవంతం చేయాలని డాక్టర్ సింగ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

న్యూఢిల్లీలో జరిగే ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహించనున్న కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జులై 17:"మాదకద్రవ్యాల రవాణా ఉ జాతీయ భద్రత" అంశంపై సోమవారం న్యూఢిల్లీలో జరిగే ప్రాంతీయ సదస్సుకు కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షత వహించనున్నారు. సదస్సు సందర్భంగా, అన్ని రాష్ట్రాల ఏఎన్‌టీఎఫ్‌ల సహకారంతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో 1,44,000 కిలోల మాదకద్రవ్యాలను ఎన్‌సీబీ ధ్వంసం చేస్తుంది. ధ్వంసం చేయబోయే మాదకద్రవ్యాల్లో, ఎన్‌సీబీ హైదరాబాద్ కేంద్రం 6590 కిలోలు, ఇండోర్ కేంద్రం 822 కిలోలు, జమ్ము కేంద్రం 356 కిలోలు ధ్వంసం చేస్తాయి. దీంతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన వివిధ చట్ట సంస్థలు మొత్తం 1,44,122 కిలోల మాదకద్రవ్యాలను ధ్వంసం చేయనున్నాయి. ఇందులో, అసోంలో 1,486 కిలోలు, చండీగఢ్‌లో 229 కిలోలు, గోవాలో 25 కిలోలు, గుజరాత్‌లో 4,277 కిలోలు, హరియాణాలో 2,458 కిలోలు, జమ్ముడకశ్మీర్‌లో 4,069 కిలోలు, మధ్యప్రదేశ్‌లో 1,03,884 కిలోలు, మహారాష్ట్రలో 159 కిలోలు, త్రిపురలో 1,803 కిలోలు, ఉత్తరప్రదేశ్‌లో 4,049 కిలోలు ఉన్నాయి.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో, మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తోంది. 2022 జూన్ 01 నుంచి 2023 జులై 15 వరకు, ఔఅః, ంఔఈ రాష్ట్ర బృందాలు దాదాపు రూ.9,580 కోట్ల విలువైన 8,76,554 కిలోల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇది, లక్ష్యం కంటే 11 రెట్లు ఎక్కువ. సోమవారం నాటి మాదకద్రవ్యాల విధ్వంసంతో కలిపి, ఒక్క ఏడాదిలో ధ్వంసం చేసిన మాదకద్రవ్యాల పరిమాణం దాదాపు 10 లక్షల కిలోలకు చేరుకుంటుంది, దాని విలువ దాదాపు రూ.12,000 కోట్లు. మాదకద్రవ్య రహిత భారతదేశం కోసం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేసేందుకు, మాదకద్రవ్యాల ధ్వంసం కార్యక్రమం ఇనుమడించిన ఉత్సాహంతో చురుగ్గా కొనసాగుతోంది.

నేటి నుంచి అందుబాటులో "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్"

హైదరాబాద్, జులై 17:ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా "పల్లెవెలుగు టౌన్ బస్ పాస్"కు శ్రీకారం చుట్టింది. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో తిరిగే పల్లె వెలుగు బస్సుల్లో ఈ పాస్ ను అమలు చేయాలని సంస్థ నిర్ణయించింది. ఈ టౌన్ పాస్ తో ప్రయాణికులు కరీంనగర్, మహబూబ్ నగర్ లో 10 కిలో మీటర్లు, నిజామాబాద్, నల్లగొండలో 5 కిలోమీటర్ల పరిధిలో అపరిమిత ప్రయాణం చేయొచ్చు. 10 కిలోమీటర్ల పరిధికి నెలకు రూ.800, 5 కిలోమీటర్ల పరిధికి రూ.500గా "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్" ధరను సంస్థ ఖరారు చేసింది. ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ లో జనరల్ బస్ పాస్ అందుబాటులో ఉంది. ఆ బస్ పాస్ ను జిల్లా కేంద్రాల్లోనూ అమలు చేయాలని ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు కొత్తగా "పల్లెవెలుగు టౌన్ బస్ పాస్"ను సంస్థ తెచ్చింది.

హైదరాబాద్ లోని బస్ భవన్‌లో సోమవారం "పల్లె వెలుగు టౌన్ బస్ పాన్'' పోస్టర్లను సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ కొత్త టౌన్ పాస్ ఈ నెల 18 (మంగళవారం) నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.

"జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు, చిరువ్యాపారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. వారి ఆర్థిక భారం తగ్గించేందుకు "పల్లె వెలుగు టౌన్ బస్ పాస్" ను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చింది. మొదటగా కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లా కేంద్రాల్లో ఈ పాస్ ను అమలు చేస్తున్నాం.

ప్రయాణికుల ఫీడ్ బ్యాక్ ను బట్టి మరిన్ని ప్రాంతాలకు పల్లె వెలుగు టౌన్ బస్ పాస్ ను విస్తరిస్తాం. వాస్తవానికి 10 కిలోమీటర్ల పరిధికి రూ.1200, 5 కిలోమీటర్ల పరిధికి రూ.800 ధర ఉండగా.. ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించాలని ఆ బస్ పాస్ లకు సంస్థ రాయితీ కల్పించింది. 10 కిలోమీటర్ల పరిధికి రూ.800, 5 కిలో మీటర్ల పరిధికి రూ.500గా పాస్ ధరను నిర్ణయించింది. కొత్తగా తీసుకువచ్చిన ఈ పాస్ ను హైదరాబాద్, వరంగల్ లో మాదిరిగానే ప్రయాణికులు ఆదరించి.. సంస్థను ప్రోత్సహించాలి." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కోరారు.

ఈ బస్ పాస్ కు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల కుటుంబాలలో వెలుగు కోసమే కల్యాణ లక్ష్మి - మంత్రి పువ్వాడ

ఖమ్మం, జులై 17: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం ద్వారా మనురైన 34 మంది లబ్ధిదారులకు గాను రూ.34.03 లక్షల చెక్కులను, చీరలను మంత్రి పువ్వాడ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు.

పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.

ఈ పథకం ద్వారా నేటి వరకు నియోజకవర్గంలో 8460 చెక్కులకు గాను 79.67 కోట్ల రూపాయలు పంపిణి చేయడం గర్వంగా ఉందన్నారు. అనంతరం లబ్ధిదారుల కోసం ఎర్పాటు చేసిన భోజనంలో వారికి స్వయంగా వడ్డించారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ంఓఅ చైర్మన్ దోరెపల్లి శ్వేత, కార్పొరేటర్ లు రావూరి కరుణ, దండా జ్యోతి రెడ్డి, పసుమర్తి రాంమోహన్, మెడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ళ నిరీష రెడ్డి, చామకురి వెంకన్న, నాయకులు షాకత్ అలీ, శీలంశెట్టి వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, కన్నం ప్రసన్న కృష్ణ, షకీన తదితరులు ఉన్నారు.

నేడు "భూమి సమ్మాన్" 2023 అవార్డులు ప్రదానం చేయనున్న భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జులై 17:భూమి రికార్డుల ఆధునీకరణ కోసం అమలు జరుగుతున్న పథకం (డిఐఎల్ఆర్ఎంపి) లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించిన 9 మంది కార్యదర్శులు, 68 జిల్లా కలెక్టర్‌లకు 2023 జూలై 18న న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి భూమి సమ్మాన్ అవార్డులు అందజేస్తారు. 75 ఏళ్ల పాలనలో ప్రతిభ కనబరిచి, లక్ష్యాల మేరకు పనిచేసిన రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ, రిజిస్ట్రేషన్ విభాగాల అధికారులు, సిబ్బందిని సన్మానించడం ఇదే తొలిసారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఈ ఏడాది నుంచి ప్రతి సంవత్సరం భూమి సమ్మాన్ అవార్డులు అందిస్తామని మంత్రి తెలిపారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొనసాగుతున్న సహకార సమాఖ్య స్ఫూర్తికి "భూమి సమ్మాన్" పథకం ఒక ఉదాహరణ అని మంత్రి పేర్కొన్నారు. సమ్మకం, భాగస్వామ్యం ఆధారంగా కేంద్ర-రాష్ట్ర సంబంధాలు ఉంటాయన్నారు. భూమి రికార్డుల కంప్యూటీకరణ, డిజిటలైజేషన్ అంశాలకు సంబంధించి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అందిన నివేదికల ఆధారంగా గ్రేడింగ్ వ్యవస్థ పనిచేస్తుందని శ్రీ గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు.

భూమి రికార్డుల డిజిటలైజేషన్ వల్ల భూ వివాదాలకు సంబంధించి కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని శ్రీ గిరిరాజ్ సింగ్ తెలిపారు. భూ వివాదాల వల్ల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతోందని అన్నారు. దీనివల్ల దేశ జీడీపీ తగ్గుతుందని మంత్రి అన్నారు. భూమి రికార్డుల డిజిటలైజేషన్ వల్ల వ్యవసాయం, రైతు సంక్షేమం, ఎరువులు, రసాయనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ, పంచాయతీరాజ్, ఆర్థిక సంస్థల రంగాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత వేగంగా, సమర్థంగా అమలు జరుగుతాయని మంత్రి అన్నారు. భూమి రికార్డులకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలు/సంస్థలు/ విభాగాల మధ్య సమాచార మార్పిడి ఒకే విధంగా, ఏకకాలంలో, సమర్థంగా జరగాల్సి ఉంటుందని మంత్రి అన్నారు.

జాతీయ స్థాయిలో భూ వనరుల శాఖ డిజిటలైజేషన్ లక్ష్యాలను 94% వరకు సాధించిందని శ్రీ గిరిరాజ్ సింగ్ తెలిపారు. 2024 మార్చి 31 నాటికి ముఖ్యమైన భూమి రికార్డులను 100% డిజిటలైజేషన్ చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి తెలిపారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందాలని 2022 ఫిబ్రవరి 23న నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సూచించారు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన అవసరాన్ని 2023 జూలై 3న జరిగిన మంత్రిమండలి సమావేశంలో ప్రధానమంత్రి మరోసారి గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్న తీరును డిఐఎల్ఆర్ఎంపి కింద ఆరు ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకుని మంత్రిత్వ శాఖ విశ్లేషిస్తోంది.

డిఐఎల్ఆర్ఎంపి లోని మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్)లో పొందుపరిచిన వివరాలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి నివేదికలు ఆధారంగా జిల్లాల పనితీరు గ్రేడింగ్ జరిగింది. . డిఐఎల్ఆర్ఎంపి కి సంబంధించిన ప్రధాన తరగతుల్లో 100% లక్ష్యాలను పూర్తి చేసిన జిల్లాలకు ప్లాటినం గ్రేడింగ్ ఇస్తారు. . లక్ష్యాల మేరకు పనిచేసిన 9 మంది రాష్ట్ర కార్యదర్శులు , జిల్లాలకు చెందిన 68 జిల్లా కలెక్టర్లకు "భూమి సమ్మాన్" ప్రదానం చేస్తారు.

భద్రాచలం హామీలపై కెసిఆర్ పై కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం పోలీసులకు ఫిర్యాదు

భద్రాచలం, జులై 17: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోలీసులకు భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఫిర్యాదు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కేసీఆర్‌పై కేసు నమోదు చేయాలని కోరారు. సోమవారం భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మధు ప్రసాద్‌కు ఫిర్యాదును అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భద్రాచలం ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా.. ఇంతవరకు నెరవేర్చలేదు. భద్రాచలం నియోజకవర్గ ప్రజలను ఆయన మోసం చేశారు. గతంలో రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ప్రకటించి, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు" అని మండిపడ్డారు.

"గత ఏడాది వరదల సమయంలో భద్రాచలం పట్టణాన్ని పర్యవేక్షించడానికి వచ్చిన ముఖ్యమంత్రి.. కరకట్ట పటిష్టత, ఎత్తు పెంచడానికి, ముంపు కాలనీల ప్రజలకు పునరావాసం కల్పించడానికి రూ.1,000 కోట్లు ప్రకటించారు. ఏడాది గడిచినా నిధులు మంజూరు చేయలేదు" అని చెప్పారు. వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ గోదావరి ఉప్పొంగే అవకాశం ఉందని, ఈ సంవత్సరం కూడా భద్రాచల ప్రాంత ప్రజలు గోదావరి ముంపునకు గురికావాల్సిందేనా అని ఆయన ప్రశ్నించారు. తక్షణం ఇంతకు ముందు ప్రకటించిన పథకాలకు,అభివృద్ధి పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఉచ్చు బిగిస్తున్నాం

- బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు

జగిత్యాల జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం పై ఉచ్చు బిగిస్తున్నామని తెలిపారు. స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీనే ఈ మాట చెప్పాక మేము బీఆర్ఎస్‌కు బీ టీమ్ ఎలా అవుతామని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆరెస్‌లోకి వెళ్లకుండా గ్యారంటీ ఇస్తారా? అని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా బీఆర్ఎస్‌లో చేరరని ఆయన స్పష్టం చేశారు. 2014, 18లో మూడో వంతు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆరెస్‌లో చేరలేదా? అని నిలదీశారు. జైలుకు బావతో వెళ్లాలని అక్క (కవిత కోరుకుంటున్నట్లు ఉందన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు మార్పు అధిష్టానం నిర్ణయమని చెప్పారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కంటే తాను ఎక్కువే సాధించానని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు.

పార్టీ కోసం సైనికుల్లా కలిసి పని చేద్దాం - అధికారంలోకి తీసుకొద్దాం .. ఎండల

నిజామాబాద్, జులై 17పార్టీ కోసం సైనికుల్లా కలిసి పని చేద్దామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనా రాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దన్ పాల్ సూర్యనా రాయణ పిలుపు నిచ్చారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని అర్బన్ నియోజ కవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారిరువురు హాజరై మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త పాతా కొత్త అనే భేదం లేకుండా కలిసికట్టుగా పని చేద్దామన్నారు.మోడ నాయ కత్వాన్ని బలపరిచి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షే మ కార్యక్రమాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్లాలని వారు సూచించారు. రాబోయే రోజులు భారతీయ జనతా పార్టీ వే అని అన్నారు.

సిఆర్ చేస్తున్న అవినీతి ఆరోపణలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండించాలన్నరూ.భారతీయ జనతా పార్టీలో ఎటువంటి గ్రూపులు లేవని వారు తేల్చి చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ జెండా కోసం పని చేస్తున్నామని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద నిధులు మంజూరు చేసిన ఇప్పటికి డబుల్ బెడ్ రూములు పూర్తి కాలేదు అన్నారు. నగర పరిస్థితుల మీద త్వరలోనే పెద్ద ఎత్తున పోరాటాల కు సిద్ధమ వుతామన్నారు.

ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి ప్రవంతి వినోద్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, అసెంబ్లీ కన్వీనర్ పంచా రెడ్డి లింగం ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు గడ్డం రాజు పుట్టా వీరేందర్ సుక్కా మధు కార్పొరేటర్లు పంచారెడ్డి లావణ్య, ఇల్లందుల మమతా ప్రభాకర్, మాస్టర్ శంకర్, పంచారెడ్డి శ్రీధర్ ,బిజెపి నాయకులు కౌడపు భరత్ భూషణ్ ,నారాయణ యాదవ్ స్వామి యాదవ్ ,బద్దంకిషన్ బిఆర్ శివప్రసాద్ కోడూరు నాగరాజ్ ,రాంప్రసాద్ టెంట్ హౌస్ శ్రీనివాస్ గంగోనె గంగాధర్, దుద్దల్ల గిరిబాబు సంజయ్, పురోహిత్ మట్టం పవన్ భట్టికారి, ఆనంద్ శివ నూరి భాస్కర్ రామ్మోహన్ శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు బూత్ స్థాయి సభ్యులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే నీకిది తగునా .. కాంగ్రెస్ నేత ఆంజనేయులు గౌడ్..

మెదక్, జులై 15:(నేటినిజం ప్రతినిధి): టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు దొంగలు అని స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి విమర్శించడం సరికాదని టి పి సి సి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ అన్నారు సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎమ్మెల్యే మదన్ రెడ్డి 9 సంవత్సరాల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులను విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు .

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెఉచిత విద్యుత్ పథకాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎ ఒక్క హామీలు కూడా సక్రమంగా అమలుపరచలేదని అన్నారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావులు టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు ఇకముందు రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు టి పి సి సి రా

విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం- గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

అమరావతి, జులై 17: శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ యం.గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, సెంటర్ యూనివర్సిటీ విసి కోరి, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగ జనార్ధన్, యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిథి, వక్త డాక్టర్ మహంతేష్ జికె కి అభినందనలు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా, అతను దృష్టి లోపం ఉన్న యువ ఆటగాళ్లను క్రికెట్‌ను కెరీర్‌గా కొనసాగించమని ప్రోత్సహించాడు. దేశంలోని అంధుల క్రికెట్‌కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు.

డిగ్రీలు పొందుతున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు.ఇందుకు మీ కృషి, అంకితభావం, అచంచలమైన నిబద్ధత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు. విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి, మేధో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

ఎంచుకున్న వృత్తిలో విజయం సాధించడానికి అవసరమైన నిబద్ధత, సృజనాత్మకత మరియు ప్రతిభను విద్యార్థులు ఖచ్చితంగా ప్రదర్శించారన్నారు. కష్టపడి సంపాదించిన జ్ఞానం మీ జీవితాన్ని సాధ్యమైనంత ఉత్తమమైన మార్గంలో నడిపించగలదన్నారు. విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేషన్‌లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో ఉన్నంత కాలం జ్ఞానాన్ని పొందడమే కాకుండా మీ భవిష్యత్తును తీర్చిదిద్దే విలువైన నైపుణ్యాలు మరియు అనుభవాలను కూడా పొందారని, విశ్వవిద్యాలయం యొక్క గౌరవనీయమైన అధ్యాపకుల నుండి నేర్చుకునే అవకాశాన్ని స్వీకరించారన్నారు. ఆలోచనలను రేకెత్తించే చర్చలలో పాల్గొనాలని, వివిధ విభాగాలను అన్వేషించాలని, మీరు జీవితకాలం పాటు కొనసాగే స్నేహాలు మరియు కనెక్షన్‌లను పెంపొందిస్తూ విభిన్నమైన మరియు శక్తివంతమైన సంఘంలో భాగమయ్యారని, మీ సమయం అకడమికల్ సాధన, వ్యక్తిత్వ వికాస పరంగా వృద్ధితో గుర్తించబడిందన్నారు. విశ్వవిద్యాలయంలో మీ విద్యా ప్రయాణంలో మీరు సంపాదించిన జ్ఞానం మరియు నైపుణ్యాలతో ఆయుధాలు కలిగి, మీరు మీ జీవితంలోని తదుపరి దశను దుతున్నారన్నారు.

యువతరాన్ని మంచి నైతిక పునాది మరియు సామాజిక బాధ్యత యొక్క బలమైన భావం వైపు తీర్చిదిద్దడంలో ఇది చాలా సమగ్రమైనదిగా పరిగణించబడుతుందన్నారు.

మన ప్రపంచ మరియు సామూహిక భవిష్యత్తులో విజయం అనేది నేటి విద్యార్థులు కీలక సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి తాజా సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. భారతదేశం విద్యార్థులు మరియు ఉన్నత విద్యా సంస్థల అధ్యాపకుల కోసం నేషనల్ ఇన్నోవేషన్ మరియు స్టార్టప్ పాలసీ 2019ని తీసుకువచ్చిందని, ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంబంధిత కార్యకలాపాలలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందిని చురుకుగా నిమగ్నం చేయడానికి ఇన్‌స్టిట్యూట్‌లను ఎనేబుల్ చేయడానికి ఇది మార్గదర్శక ఫ్రేమ్‌వర్క్‌గా ఉపయోగపడుతుందన్నారు.

ప్రభుత్వం తన చురుకైన విధానంతో విద్యావ్యవస్థను సంస్కరించడంలో కూడా అంతే చురుకుగా ఉందని, జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా, విశ్వవిద్యాలయం 2020-21 విద్యా సంవత్సరం నుండి నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిందని, మూడవ సంవత్సరం తర్వాత విద్యార్థులకు ఎగ్జిట్ ఆప్షన్‌తో పాటు అన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిసి నేను సంతోషిస్తున్నాను. కొత్త పాలసీకి కూడా సరిపోయిందన్నారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అద్భుతమైన ట్రాక్ రికార్డ్ కలిగి ఉందని, బోధన, పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాల నిబంధనలు, రూసా నిధులను ఉపయోగించి మౌలిక సదుపాయాలు బాగా అభివృద్ధి చేయబడ్డాయన్నారు. స్థానిక కమ్యూనిటీలకు సేవలందిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలలో విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా నిలుస్తుందని, విశ్వవిద్యాలయం నీతి ఫోటోలు ఆయోగ్, ప్రభుత్వంచే గుర్తించబడినందుకు గర్వంగా ఉందని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థను అందించే విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన అటల్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశం. ప్రారంభ దశ ఆవిష్కర్తలు మరియు స్టార్టప్‌లకు గ్రాంట్లు అందించడం కోసం స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్ ద్వారా ఇంక్యుబేషన్ సెంటర్ కూడా గుర్తించబడిందని తెలిసి నేను సంతోషిస్తున్నానన్నారు.

ఇది ఒక ప్రత్యేకమైన ప్రత్యేకత అన్నారు. ఇది సమీప భవిష్యత్తులో నోడల్ సెంటర్‌గా మారాలని, గ్రామీణ ఆవిష్కరణలను సులభతరం చేయడం మరియు స్థిరమైన అభివృద్ధిలో వ్యవస్థాపకతను పెంపొందించడం మరియు రాష్ట్రంలోని ఇతర విద్యాసంస్థలకు చేతినిండా సహాయాన్ని అందించాలని నేను నిజంగా కోరుకుంటున్నానన్నారు. ఇస్రో మద్దతుతో అత్యాధునిక వాతావరణ పరిశోధనా ప్రయోగశాలను కలిగి ఉండటం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని, వైవిధ్య జంతుజాలంతో 552 వృక్ష జాతులకు కేంద్రంగా ఉన్న యూనివర్సిటీ బొటానికల్ గార్డెన్ మరియు ఎకరంలో 162 వృక్ష జాతులతో మియావాకీ ప్లాంటేషన్ దేశంలోనే అత్యధిక జాతులు-వైవిధ్యం కలిగి ఉండటం గమనార్హమన్నారు. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు పర్యావరణ వైవిధ్యాన్ని ప్రోత్సహించడంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కొన్ని ప్రత్యేకమైన వ్యత్యాసాలను కలిగి ఉందని మరియు తగిన శ్రద్ధ మరియు బహుశా మరింత ప్రోత్సాహానికి అర్హమైనది అని స్పష్టంగా తెలుస్తుందని, రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రసిద్ధ విశ్వవిద్యాలయానికి ప్రతి విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నారు.

ప్రతి గ్రాడ్యుయేట్‌కు, వారి అకడమిక్ ఎక్సలెన్స్‌కు గుర్తుగా పతక విజేతలందరికీ నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. మీ సాధించిన ఘనత. మీరు కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా, ఈ ప్రయాణంలో మీకు మద్దతుగా నిలిచిన మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు మీకు మార్గనిర్దేశం చేసిన మరియు మీకు మద్దతునిచ్చిన అంకితభావంతో ఉన్న అధ్యాపకులందరి ప్రశంసలు మరియు గౌరవాన్ని పొందారని గుర్తుంచుకోవాలన్నారు.

మీరు ఇక్కడ పొందిన జ్ఞానం మరియు అనుభవాలు మీ భవిష్యత్తును నిర్మించడానికి పునాది అని, మీరు రేపటి ఆశాకిరణం, ప్రగతి జ్యోతులు, మంచి భవిష్యత్తుకు రూపశిల్పులు అన్నారు. మీ సృజనాత్మకతను వెలికితీయాలని, మీ కాంతిని ప్రపంచంలో ప్రకాశ వంతంగా ప్రకాశింపజేయాలన్నారు. మీరు వాస్తవ ప్రపంచంలోకి ప్రవేశిస్తారు. విద్యార్థుల పట్టుదల మరియు సంకల్పం యొక్క ప్రాముఖ్య తను ఎప్పటికీ మరచిపోరాదని, జీవితం మీ మార్గంలో అడ్డంకులను విసిరివేయవచ్చని, కానీ ఆ అడ్డంకులకు మీరు ఎలా స్పందిస్తారో అది మీ పాత్రను నిర్వచిస్తుంది, మీ లక్ష్యాలను ఎప్పటికీ కోల్పోరాదని, కలలను విశ్వసించండి మరియు వాటి సాకారం కోసం అవిశ్రాంతంగా పని చేయాలన్నారు.

స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు చేసుకుందామని, "ఒక రోజులో, మీకు ఎటువంటి సమస్యలు రానప్పుడు ? మీరు తప్పు మార్గంలో ప్రయాణిస్తున్నారని మీరు ఖచ్చితంగా అనుకోవచ్చు." అని అన్నారన్నారు. విజయం మరియు పురోగతి సులభం కాదని, అది అలా ఉంటే, మీరు ఏమీ నేర్చుకోలేరు మరియు మీరు అన్నలు ఎదగలేరని, ఏదైనా సాధించడానికి మొదటి అడుగు అది సులభంగా రాదు అని అంగీకరించాలన్నారు. మీరు సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుందని,కానీ చివరికి, అది విలువైనదే అవుతుందని, మనస్తత్వమే అత్యంత ముఖ్యమైనది కాబట్టి సానుకూల మనస్తత్వంతో జీవితంలోని ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండమని మీ అందరికీ విజ్ఞప్తి చేయడానికి నేను ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నానన్నారు. మీ సామర్థ్యాలపై నాకు నమ్మకం ఉంది, మరియు సమాజానికి మీ సహకారంతో, మీరు ఈ ప్రపంచాన్ని జీవించడానికి మంచి ప్రదేశంగా మారుస్తారని నాకు నమ్మకం ఉందని, అన్ని ప్రయత్నాలలో నెరవేర్పు, మరియు మీ ప్రయాణం సమృద్ధిగా విజయం మరియు ఆనందంతో నిండి ఉంటుందన్నారు.

మహంతేష్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసిన గవర్నర్

క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడు, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు గ్రహీత దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత, సమర్ధనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్ కు వర్సిటీ గౌరవ డాక్టరేట్ ను రాష్ట్ర గవర్నర్ అందజేశారు. గౌరవ డాక్టరేట్ అందజేయడం పట్ల సమర్ధనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్. జికే కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కృష్ణదేవరాయల యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవం సందర్భంగా ఎస్కేయూ పరిధిలో 2022 సంవత్సరంలో డిగ్రీలో పూర్తి చేసుకున్న 9,150 మందికి పట్టాలను అందజేశారు. పీజీ, ఎంఫిల్, పీహెచ్డి పూర్తి చేసిన 1,143 మందికి పట్టాలను అందజేశారు. పీజీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 57 మంది విద్యార్థులకు పథకాలు అందజేయగా, అందులో 39 బంగారు పతకాలు, 12 మెమోరియల్ ప్రైజ్ లు, 2 నగదు పురస్కారాలు, 4 యూనివర్సిటీ ప్రైజ్ లు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కి శాలువా కప్పి ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొ.మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయు రిజిస్ట్రార్ లక్ష్మయ్య, డిన్స్ నాగభూషణం రాజు, జీవి.రమణ, శివకుమారి, ఎమ్మెల్సీ మంగమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్పర్సన్ హరిత, డిగ్రీ కలశాలల ప్రిన్సిపాల్స్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు.

Zp చైర్మన్ తో కలిసి 2లక్షల రూపాయల చెక్కు అందజేసిన REDCO చైర్మెన్...

ములుగు , జులై 17: (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడు తుందని తెలంగాణ రాష్ట్ర REDCO చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు

ఈ మేరకు ఆయన గోవింద రావు పేట మండలంలోని ముద్దులగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మల్లెబోయిన సునీత ప్రమాదవశాత్తు మృతి చెందగా టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో వారి కుటుంబ సభ్యులయిన రఘుకు ములుగు zp చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి,గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవిందు నాయక్ తో కలిసి అందజేశారు

పారిశుద్ధ్యం వైపు అడుగులు వేసిన జిల్లా ఎస్పీ శ్రీ గౌష్ ఆలం ఐ పి ఎస్

ములుగు , జులై 17: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎన్నో సామాజిక సాంస్కృతిక మరియు పాలనాపరమైన కార్యక్రమాలు చేపడుతూ తన యొక్క మార్కును చెప్పకనే చూపిస్తున్న ఎస్పీ గారు సోమవారం నాడు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు జిల్లా పోలీస్ కార్యాలయం నందు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ సిబ్బందిచే కలిసి విజయవంతంగా నిర్వహించారు.

ఎస్పీ గారు మాట్లాడుతూ " పరిశుభ్రత మనందరం పాటించవలసిన నియమాలలో అతి ముఖ్యమైనదని. ఆరోగ్యవంతమైన జీవితానికి పరిశుభ్రత చాలా అవసరమని అది మన శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని. వర్షాకాలం అయినందున పరిసరాలలో పేరుకుపోయిన చెత్త వ్యర్థ పదార్థాల వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున సిబ్బంది యొక్క ఆరోగ్యరీత్యా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేశారు.

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కూడా పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ మనకు మనం సైతం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అడ్మిన్ వెంకటనారాయణ ఆర్ ఐ ఆపరేషన్ /ఎం టీ ఓ కిరణ్ ఆర్ ఎస్ ఐ నిర్మల డ్యూటీ ఆఫీసర్ ఆర్ ఎస్ ఐ జలీల్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

నేడు పోర్ట్ బ్లైయర్‌లో వీర్ సావర్ కర్ అంతర్జాతీయ విమానాశ్రయం యొక్క నూతన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ బిల్డింగును ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 17:పోర్ట్ బ్లేయర్ లోని వీర్ సావర్ కర్ అంతర్జాతీయ విమానాశ్రయం యొక్క నూతన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ బిల్డింగును ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జులై 18 వ తేదీ నాడు ఉదయం పూట 10:30 గంటల వేళ లో వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించనున్నారు.

సంధానం సంబంధి మౌలిక సదుపాయాల కల్పన ను పెంపొందింప చేయడం అనేది ప్రభుత్వం యొక్క ప్రాధాన్యం గా ఉంటోంది. క్రొత్త ఏకీకృత టర్మినల్ భవనాన్ని నిర్మించడానికి సుమారు గా 710 కోట్ల రూపాయలు వెచ్చించడమైంది. ఈ క్రొత్త టర్మినల్ ఈ కేంద్ర పాలిత ప్రాంతం లో సంధానాన్ని వృద్ధి చెందింప చేయడం లో కీలక పాత్ర ను పోషిస్తుంది. ఇంచు మించు 40,800 చదరపు మీటర్ ల మొత్తం నిర్మాణ క్షేత్రాన్ని కలిగివున్న ఈ క్రొత్త టర్మినల్ భవనం ప్రతి సంవత్సరం ఇంచుమించు 50 లక్షల యాత్రికుల రాక పోకల ను సంబాళంచగలిగే సామర్థ్యాన్ని కలిగివుంటుంది. పోర్ట్ బ్లయర్ విమానాశ్రయం లో బోయింగ్-767- 400 రకం విమానాలు రెండు మరియు ఎయర్ బస్-321 రకం విమానాలు రెండు ఆగేందుకు అనువుగా ఉండే ఒక ఏప్రన్ ను 80 కోట్ల రూపాయల ఖర్చు తో ఈ నిర్మించడం జరిగింది. దీని ద్వారా ఈ విమానాశ్రయం ఇక ఏక కాలం లో పది విమానాల ను నిలిపి ఉంచే సామర్థ్యాన్ని కలిగివుంటుంది.

ప్రకృతి నుండి ప్రేరణ ను పొందిన దీని వాస్తుశిల్ప రచన సముద్రాన్ని మరియు దీవుల ను కళ్ళకు కడుతూ, ఒక శంఖం యొక్క ఆకారం లో కనుపిస్తుంటుంది. క్రొత్త విమానాశ్రయం యొక్క భవనం లో వేడిమి ప్రభావాన్ని తగ్గించడం కోసం డబల్ ఇన్సులేటెడ్ రూఫింగ్ సిస్టమ్, భవనం లోపల కృత్రిమ ప్రకాశాన్ని ఉపయోగించడాన్ని తగ్గించడం కోసం మరియు తగినంత మోతాదు లో సూర్య కాంతి వీలైనంత ఎక్కువ స్థాయి లో ప్రవేశించడం కోసం స్కైలైట్స్ ఏర్పాటు, ఎల్ఇడి లైటింగ్, వేడిమి ని తగ్గించే గ్లేజింగ్ వంటి స్థిరత్వం కలిగిన అనేకమైన ప్రత్యేకత లు ఉన్నాయి. ఈ భవనం లో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకు లో వాన నీటి ని ఒడిసిపట్టడం జరుగుతుంది. వ్యర్థ జలాల ను పూర్తి గా శుద్ధి చేసి లేండ్ స్కేపింగ్ కోసం తిరిగి ఉపయోగం లోకి తీసుకు రావడం తో పాటుగా ఆన్- సైట్ సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంటు మరియు 500 కిలోవాట్ సామర్థ్యం కలిగిన సౌర శక్తి ప్లాంటు కూడా ఈ టర్మినల్ భవనం లో ఇతర విశిష్టతలు గా ఉన్నాయి. ఇవి దీవుల పర్యావరణం పై కనీన స్థాయి ప్రతికూల ప్రభావాన్ని కలగజేయనున్నాయి.

ప్రాచీనమైన అండమాన్ మరియు నికోబార్ దీవుల కు ప్రవేశ ద్వారం గా ఉన్నటువంటి పోర్ట్ బ్లేయర్ పర్యటకుల కు చాలా లోకప్రియమైనటువంటి గమ్య స్థలం గా ఉన్నది. ఈ సువిశాలమైన క్రొత్త ఏకీకృత టర్మినల్ గగన తల రాకపోకల ను పెంపొందింప చేయడం తో పాటు గా ఈ ప్రాంతం లో పర్యటన ను వృద్ధి చెందింప చేయడం లో సాయపడనుంది. దీనితో స్థానిక ప్రజల కు ఉద్యోగ అవకాశాలు ఎక్కువ గా లభించగలవు; అంతేకాదు, ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వ్యవస్థ కు ఉత్తేజాన్ని అందించడం లోనూ ఇది సాయపడగలదు.

తొమ్మిదేళ్లలో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులు భేష్ - డి కె అరుణ

మహబూబ్‌నగర్, జులై 17:మేధావులను కలిసే కార్యక్రమాన్ని సోమవారం రోజు గద్వాల పట్టణంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డికె. అరుణ మాట్లాడుతూ..గద్వాల పట్టణంలో ఉన్న డాక్టర్స్, లాయర్లు, టీచర్లు, వ్యాపారస్తులు, వివిధ స్థాయిలో ఉన్న మేధావులను కలవడం జరిగిందని, వారి దగ్గరికి వెళ్లి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలుగా ప్రధానమంత్రి గా దేశం ఎంతో అభివృద్ధిగా ముందుకెళ్ళిందని అన్నారు. సంక్షేమ పథకాలు గాని, విదేశాంగ విధానం గాని, మౌలిక వసతులు గాని, భద్రతా విషయంలో, రక్షణ రంగంలో, దేశంలో ప్రతి జిల్లాకు హాస్పిటల్స్ గాని, నేషనల్ హైవేస్ , కరోనా విపత్తు సమయంలో, ప్రజలందరికీ ధైర్యం చెప్పి, ప్రపంచంలో అందరికన్నా ముందుగా , మంచి టీకాలు అందించడం, కరోనా వచ్చినప్పుడు నుంచి నేటి వరకు ఉచిత బియ్యం ఇవ్వడం మోడీకే చెల్లిందని అన్నారు. దేశంలో పేదలందరికీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద , నాలుగు కోట్ల ఇండ్లు నిర్మించి ఇవ్వడం, స్వచ్ఛభారత్ కింద టాయిలెట్లు ఇవ్వడం, ఉజ్వల కింద గ్యాస్ ఇవ్వడం , స్థానిక సంస్థలైన, గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్లకు భారీగా నిధులు కేటాయించడం, నిరుద్యోగులకు నూతనంగా ఉద్యోగాలు ఇవ్వడం , అవినీతి రహిత భారతదేశం గా మార్చడం , 370 ఆర్టికల్ గాని , త్రిబుల్ తలాక్ విషయంలో మైనార్టీ మహిళలకు రక్షణ ఉండడం అయోధ్యలో రామాలయం నిర్మాణం ఈ రకంగా చెప్తూ పోతే ఈ రకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో గత ప్రభుత్వాలు చేయనివి ఎన్నో చేయడం జరిగిందని అని మేధావులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మి చెడు ఆనంద్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కబీర్ దాస్ నరసింహ, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, రాష్ట్ర బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తుమ్మల నరసింహులు, దాసు, ఎమ్.కె. సత్యం, పాండు రెడ్డి, మోహన్ యాదవ్, కొత్త గణేష్, చంటి తదితరులు ఉన్నారు.

ఆరావళి పర్యావరణ వ్యవస్థ పరిరక్షణలో భాగంగా న్యూ ఢిల్లీలో డీడీజీసీఐ స్థానిక జాతుల మొక్కలు నాటారు

న్యూఢిల్లీ, జులై 17:హరిత్ మహోత్సవ్ సందర్భంగా, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ ఇంటెలిజెన్స్ న్యూఢిల్లీకి చెందిన అధికారులు, మరియు సిబ్బంది, వసంత్ కుంజ్‌లోని ఆరావళి బయోడైవర్సిటీ పార్క్‌లో ఆరావళి పర్యావరణ వ్యవస్థ పరిరక్షణకు కోసం న్యూ ఢిల్లీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ స్టడీస్, ఢిల్లీ యూనివర్సిటీ మరియు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీతో కలిసి మొక్కలను నాటారు.

ప్లాంటేషన్ డ్రైవ్‌లో శ్రీ సుర్జిత్ భుజబల్, ప్రి డీ జీ జీ ఎస్ టీ ఐ, శ్రీ సమంజస్ దాస్, డీ జీ, శ్రీ రాజేష్ జిందాల్, ప్రి ఏ డీ జీ శ్రీ బీ బీ గుప్తా, ప్రి ఏ డీ జీ మరియు ఇతర అధికారులు, డీ డీ జీ ఎస్ టీ ఐ, ప్రధాన కార్యాలయం ఢిల్లీ జోనల్ యూనిట్ కార్యాలయాల సిబ్బంది మరియు ఆరావళి బయోడైవర్సిటీ పార్క్ ఇన్‌చార్జ్ ఎకాలజిస్ట్ మరియు సైంటిస్ట్ డా. ఎం. షా హుస్సేన్, డా. ఐషా సుల్తానా, ఎకాలజిస్ట్, డాక్టర్. దినేష్ ఆల్బర్ట్‌సన్ డబ్ల్యూ, ఫీల్డ్ బయాలజిస్ట్, డా. రిజ్వాన్ ఖాన్, ఫీల్డ్ బయాలజిస్ట్, డా. దుష్యంత్ రాథోడ్, ఫీల్డ్ బయాలజిస్ట్, ప్రదీప్ పాల్ పూనియా మరియు శ్రీ పురుషోత్తం పాఠక్, డీ డీ జీ ఐ పర్యవేక్షక సిబ్బంది ఈ పర్యావరణ ఉద్యానవనం యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశ్యాలను వివరించారు మరియు ప్లాంటేషన్ డ్రైవ్‌లో బృందం కి మార్గనిర్దేశం చేశారు.

ఆరావళి పర్యావరణ వ్యవస్థకు చెందిన స్థానిక రకాలు/సహజ జాతులకు చెందిన సుమారు 200 మొక్కలు స్థానిక వృక్షజాలాన్ని సుసంపన్నం చేయడానికి నాటారు, ఇవి పర్యావరణ వ్యవస్థ క్షీణతను నిరోధించడమే కాకుండా జంతుజాలాన్ని సుసంపన్నం చేస్తాయి మరియు డీ డీ ఏ పరిరక్షణ ప్రయత్నాలలో సహాయపడతాయి. స్థానిక జాతులైన అల్బిజియా లెబ్బెక్ (సిరిస్), బౌహినియా అక్యుమినాటా (కచ్నార్), డయోస్పైరోస్ మల్‌ంటానా (టెండు), కైడియా కాలిసినా (భరంగ), ముర్రాయా పానిక్యులాటా (కడిపాత), నైక్టాంథెస్ అర్బోర్-ట్రిస్టిస్ (హార్సింగార్) , సపిండస్ ట్రిఫో ఎమ్మార్జినాటా (మరొక రకమైన రీటా), సెనెగాలియా మోడెస్టా (ఫులై), సెనెగాలియా కాటేచు (ఖాయార్), సెనెగాలియా సెనెగల్ (కుమ్తా), స్టీరియోస్పెర్మ్ చెలోనోయిడ్స్ (పట్లా), టెర్మినలియా బెల్లిరికా (బహేడా), టెర్మినలియా ఎలిప్టికా (అర్జోరియా), రైట్యా, స్థానిక పర్యావరణ వ్యవస్థను సుసంపన్నం చేయడానికి రైటియా టింక్టోరియా (అన్టోర్టర్ దూతీ కూడా) నాటారు. ఈ ప్లాంటేషన్ డ్రైవ్ ఆవాసాల జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి మరియు ముఖ్య జాతులు మరియు ఇతర అంతరించిపోతున్న వృక్ష మరియు జంతు జాతులను సంరక్షించడానికి, ముప్పు పొంచి ఉన్న భూ జాతులు మరియు అడవి జన్యు వనరుల కోసం క్షేత్ర జన్యు బ్యాంకులను ఏర్పాటు చేయడానికి, పర్యావరణ అవగాహన మరియు ప్రకృతి పరిరక్షణపై విద్యను ప్రోత్సహిం చడానికి, స్థానికంగా ఏర్పాటు చేయడానికి అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఢిల్లీ ప్రాంతంలోని ఆరావళి కొండలు మరియు యమునా నదీ పరీవాహక ప్రాంతంలోని కమ్యూనిటీలు, శుద్ధి చేయని మురుగు నీటి నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, యమునాలోని సమృద్ధిగా ఉండే జల వృక్షజాలం మరియు జంతుజాలాన్ని కాపాడే ఆవరణ శుద్ధి మరియు పరీవాహక చిత్తడి నేలలను ఢిల్లీ ప్రాంతంలోని జీవావరణ శాస్త్రంలో తాత్కాలిక మరియు దీర్ఘకాలిక అభివృద్ధి చేస్తాయి.

25వ ఏశియన్ అథ్లెటిక్స్ చాంపియన్ శిప్ 2023లో 27 పతకాలను గెలిచినందుకు భారతదేశం దళానికి అభినందనలు తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 17:ఇరవై అయిదో ఏశియన్ అథ్లెటిక్స్ చాంపియన్ శిప్ 2023 లో అద్భుతమైనటువంటి ప్రదర్శన ను ఇ

పోడు సాగుదారులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు

రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలాల సీపీఐ కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మండలాలలో 67 గ్రామాలను ఐదు వేలకు పైచీలు పోడు సాగుదారులు హక్కు పాత్రల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలో కేవలం 1614కి మాత్రమే పట్టాలిచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, కెసిఆర్ తండాలలో కుర్చీ వేసుకొని కూర్చుని, పోడు భూములు సాగు చేసుకుంటున్నటువంటి ప్రతి కుటుంబానికి హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కానీ తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ హామీ నెరవేరలేదని మండిపడ్డారు. తూతూ మంత్రంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాకు కొన్ని ఇచ్చేసి, చేతులు దులుపుకునే కార్యక్రమానికి కేసీఆర్ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 20వ తారీఖున సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ముందు పోడు భూములు సాగు చేసుకుంటున్నా అర్హులైన పేదలం దరికీ పట్టాలి వ్వాలని ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో పోడు భూములు హక్కు పత్రాలు రాని వాళ్ళందరూ పాల్గొని, ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ భూముల కోసం గత 40 సంవత్సరాలుగా హక్కు పత్రాల కోసం పోరాటం జరుగుతూనే ఉందని, అనేకమంది పైన కేసులు నమోదయ్యాయని తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు అన్నిటిని కూడా ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజు, సిపిఐ నాయకులు గాజుల పోశెట్టి, కుమ్మరి చిన్న కొమురయ్య, డప్పు శీను, తాటికొండ శీను, కోరేపు శీను తదితరి సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

యూపీఏ పేరు 'పేట్రియాటిక్ డెమొక్రిటిక్ అలయన్స్(పీడీఏ)'గా మార్పు ?

న్యూ డిల్లీ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మన దేశ రాజకీయాల్లో కూటములు ప్రధాన పాత్ర వహిస్తుంటాయి. ఇప్పటి వరకు చూసుకుంటే జాతీయంగా రెండు కూటములు మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి యూపీఏ అయితే మరొకటి ఎన్డీయే. యూపీఏ అంటే యునైటెడ్ ప్రొగ్రెసివ్ అలయన్స్ అని.. ఎన్డీయే అంటే నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అని అంటారు. అయితే యూపీఏలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం వహిస్తున్నాయి. 2004లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో యూపీఏ కూటమి ఏర్పడింది. ఇందులో వామపక్ష పార్టీలు కూడా ఉన్నాయి

ప్రస్తుతం యూపీఏ పేరును మార్చాలని పలు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రస్తుతం యూపీఏలో చేరాలని భావిస్తున్నాయి. బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో యూపీఏ కూటమికి కొత్త పేరును ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంగళవారం బెంగళూరులో 20కి పైగా పార్టీలు పాల్గొనే మెగా ప్రతిపక్ష సమావేశంలో కొత్త పేరును నిర్ణయించే అవకాశం ఉందని ఆయా పార్టీల నేతలు చెప్తున్నారు.

యూపీఏ పేరును 'పేట్రియాటిక్ డెమొక్రిటిక్ అలయన్స్(పీడీఏ)' అని పేరు పెడతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బెంగళూరులో జరగనున్న రెండు రోజుల సమావేశాల్లో యూపీఏ పేరు మార్పుపై విస్తృతంగా చర్చించి పీడీఏ అని ఫైనల్ చేస్తారా, మరో పేరేదైనా పెడతారా అనేది వేచి చూడాలి. ప్రస్తుతం యూపీఏ కూటమి తరపున లోక్సభ నాయకుడిగా కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి వ్యవహరిస్తుండగా.. రాజ్యసభ నాయకుడిగా మల్లికార్జున ఖర్గే ఉన్నారు. మరోవైపు రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా విపక్షాలను ఏకం చేసే దిశగా అవసరమైన వ్యూహాలను ఈ సమావేశాల్లో ఖరారు చేయనున్నారు.

అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత

-35 క్విటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్న టాస్క్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ మండలం మోహినికుంట గ్రామ శివారులో సోమవారం అక్రమంగా తరలిస్తున్న 35 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ మారుతి మాట్లాడుతూ మోహినికుంట గ్రామానికి చెందిన కనుకయ్య అనే వ్యక్తి వద్ద సిద్దిపేటకు చెందిన కొండాపూర్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రభుత్వ రేషన్ బియ్యం కొనుగోలు చేసి టీఎస్01యూసీ0027 అనే నెంబర్ గల అశోక్ లెల్యాండ్ వాహనంలో బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా మోహినికుంటా గ్రామ శివారులో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. తదుపరి చర్యల నిమిత్తం ఆటో, డ్రైవర్ ఫరూక్, పీడీఎస్ బియ్యాన్ని ముస్తాబద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందన్నారు. పేదలకు అందవలసిన ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసిన, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇట్టి టాస్క్ లో టాస్క్ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తిరుపతి,,కానిస్టేబుల్స్ శ్రీనివాస్ మహిపాల్,అక్షర్ పాల్గొన్నారు.

దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే చిన్న రాష్ట్రాల ద్వారనే సాధ్యం

- ఫార్మర్ హైకోర్టు జడ్జి జస్టిస్ జి.యతి రాజులు

హైదరాబాద్ జూలై 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత దేశ ప్రగతికి అభివృద్ధికి పరిపాలన సౌలభంగా చిన్న రాష్ట్రాలతోనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతదేశంలోన పెద్ద రాష్ట్రాలయిన ఉత్తర్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు వాటి రాజకీయబలంతో దేశంలోని వనరులను ఎక్కువ భాగం వినియోగించుకోచున్నవిసహాయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసారు. బాషాప్రయుక్త రాస్తాలనుంచి పరిపాలన సౌలభ్య రాష్ట్రాల ముందుకు మార్గం అనే అంశం పై హైదరాబాద్ లో సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో ఫార్మర్ హైకోర్టు జడ్జి జస్టిస్ జి యతి రాజులు, డాక్టర్ సంజీవ్ చోప్రా రిటైర్డ్ ఐఏఎస్, రాయలసీమ విమోచన సమితి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేకే గోయల్ రిటైర్డ్ ఐఏఎస్, బిపి ఆచార్య రిటైర్డ్ ఐఏఎస్, సంతోష్ మెహర రిటైర్డ్ ఐఏఇస్, సంఘటిత సమితి బొజ్జ దశరథ రామ్ రెడ్డి, నాచప్ప ల్యాండ్ కర్ణాటక బొంగు ప్రసాద్, కమలేష్ జా ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూఢిల్లీ ,జ్యోతి సేతివ, రాకేష్ విశ్వకర్మ ప్రెసిడెంట్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ జి యతి రాజులు కీలకోపన్యాసం చేస్తూ పెద్ద రాష్ట్రాల పెత్తనం దేశం మీద బాగా కనబడుతుందన్నారు. ప్రాంతీయ అసమానతలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని, రాష్ట్రాల ప్రజల సంఖ్యతో ఈ ఆస్వమానతలు పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రాల విభజన వలన తెలంగాణ, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ఎంతో గొప్ప అభివృద్ధి సాదించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. చిన్న రాష్ట్రాల వలన మేలు జరుగతామే కాకుండా మంచి పరిచయం, అత్యంత ప్రజాస్వాంబిక విలువలు కలిగి ఉండటం, మంచి పరిపాలన ప్రాంతీయ అసమానతలు రూపుమాపి పోతాయన్నారు. వెంటనే భారతదేశంలో మరో 19 రాష్ట్రాలు చేయాలని దాంట్లో 47 రాష్ట్రాల్లో ఆరు కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాలు విభజన తర్వాత ఎంతో ఆర్థిక అభివృద్ధి అన్ని రంగాలలో ఎంతో చూపించడం అందరికీ తెలిసిన విషయమే నన్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు మెట్ట రామారావు ఐఐ ఆర్ ఎస్ రిటైర్డ్, ఆళ్ల రామకృష్ణ చీఫ్ ఇంజనీర్ రిటైర్, నగేష్ భూషణ్ సోషల్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ముగిసిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల మహోత్సవాలు

రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అషాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. తమ ఆరాధ్య దైవమైన మహంకాళీ అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్నారని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు అమ్మవారి సేవలో పాల్గొన్న మహిళలు,యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు,మీడియా సోదరులు, పోలీస్ శాఖ,పట్టణ ప్రముఖులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఘనంగా బంగారు బోనం ఉత్సవ్

కరీంనగర్, జులై 17: (నేటినిజం ప్రతినిధి): బోనాల పండుగతో సుఖసంతోషాలు వెదజల్లుతాయి.

తద్వారా ప్రకృతి ఒడిని చాలా గొప్పగా అనుభవించిన వారమవుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. స్థానిక రేకుర్తిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్లో ఉత్సాహంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బంగారు బోనం ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి మహాశక్తి స్వరూపినికి పూజా కైంకర్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత ఉందని, బోనాల పండుగ ద్వారా తెలంగాణలో పండుత వాతవర్ణం ఒక మాసం పాటు వివిధ ప్రదేశాలలో పెద్ద ఎత్తున సామూహికంగా జరుపుకుంటారని తెలుపారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా బోనాలకు ప్రత్యేకత ఉందని చాలా ఘనంగ జరపుకుని ప్రకృతి దేవత ఆశీస్సులు పొందుతారని అన్నారు. ఆషాడ మాసం బోనాలకు చాలా విశిష్టమైనది . వివిధ కులస్తుల వారు బోనాలను వేడుకగగా కుటుంభ సభ్యుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సమర్పించి అమ్మవారి యొక్క కృపా కటాక్షములను పొందుతారని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో బోనాలకు విశిష్టత ఉందని మతాలకతీతంగా అట్టహాసంగా నిర్వహిస్తు తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా మత సామరస్యాన్ని పెంపొందించడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వివరించారు. ఆషాఢ మాసం రాగానే బోనాలను ప్రత్యేకంగా ఉత్సవంలా నిర్వహిస్తారని రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా సపరివార సమేతంగా అందరు పాల్గొని వనదేవతల యొక్క ఆశీస్సులను పొందుతారని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి అమ్మవందనం అమ్మా, ఊరు బైలెల్లినాదే పట్నం బైలెల్లినాదే బోనం సమర్పించడానికి నృత్యాలు చాలా ఆకర్షించాయి. సుమారు యాభై మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా ముప్పై మంది పోతురాజుల వేశధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు ఆటంకం లేదు.. పంటలు ఎండినట్టు మా దృష్టికి రాలేదు : సీఎండీ ప్రభాకర్‌రావు

రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు దంపతులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వామివారి దయ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఇప్పటివరకు తెలంగాణలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వలేదన్నారు.

గణనీయంగా విద్యుత్ వాడకం పెరగడంతో డిమాండ్‌కు అనుణంగా 15,497 మెగావాట్ల విద్యుత్తును నిరాటంకంగా అందించ గలిగామన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడంతో 18 వేల మెగావాట్లు వచ్చినా.. ఇబ్బందిలేకుండా సరఫరా చేయగలుగుతామన్నారు. వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది. గత ఏడాదితో పోల్చితే రాష్ట్రంలో రోజుకు 3500 నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా రోజుకు 20 నుంచి 25 కోట్ల రూపాయలను వెచ్చించి విద్యుత్తును కొనుగోలు చేసి నిరంతరాయంగా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నాణ్యమైన 24 గంటల విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. రాజకీయాలతో మాకు ఎలాంటి సంబంధం లేదని, ఇప్పటివరకు ఎక్కడా పంటలు ఎండినట్టుగా కూడా మా దృష్టికి రాలేదని సీఎండీ తెలిపారు.

ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, జులై 17:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం లోని బ్రిడ్జి వద్ద కొలువైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ సోమవారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించినటువంటి అన్నదాన కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు జీవితాల్లో వెలుగులు నిండాలని అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్, దూలం భూమేష్ గౌడ్, కోలాకాని రాజు, గరిపేల్లి శివప్రసాద్, పులి మల్లేశం గౌడ్, ఆలయ కమిటీ నాయకుడు గోడిసెల శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

పాలకుర్తిలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, జులై 17:ఎర్రబెల్లి ట్రస్టు ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. తాజాగా పాలకుర్తిలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ మేళాను సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించి మాట్లాడారు.

నేటి నుంచి జులై 31వ తేదీ వరకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్న లక్ష్యంతోనే ఈ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని మంత్రి సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరమన్నారు.

అందుకే తాముఈ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పాలకుర్తిలోని పార్టీ కార్యాలయంలో అప్లికేషన్స్ తీసుకుంటారని, దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు తీసుకుని రావాలని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, దరఖాస్తులు మాత్రం పాలకుర్తిలోనే ఇవ్వాలని మంత్రి సూచించారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దవంగర బిఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్, జులై 17:పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటివల అమెరికాలో జరిగిన " తానా " సభకు హాజరై 10 రోజుల పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చేసిన సందర్భంగా హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం మండలనీలో జరుగుతున్న పనుల పై సమావేశం నిర్వహించి, సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, బిటి రోడ్లు ,నూతన జిపి బిల్డింగ్ పనులను వేగవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, ,మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, శ్రీరామ్ సంజయ్, బొమ్మేరబోయిన రాజు, సలీదండి సుధాకర్,దుంపల సమ్మయ్య,విశ్వనాదుల జ్ఞానేశ్వర చారి, రాజమన్సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్,బొమ్మకల్ ఎంపీటీసీ బానోత్ రవీందర్,నాయకులు బానోత్ సోమన్న,ఈరెంటి శ్రీనివాస్,మల్లికార్జున చారి, జలగం శేఖర్,ఎర్ర వెంకన్న, జాటోత్ హేమని, పసులేటి వెంకట్రామయ్య, లింగాల రమేష్, కాసాని హరీష్, చిలుక బిక్షపతి, మైలపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.